www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
akshithanews
akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 284 | ఆదివారం 23, జూన్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00






# తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు

బొగ్గు గనుల వేలం నిదర్శనం

కాంగ్రెస్, బీజేపీ తోడు దొంగలు

2వ పేజీలో

# పేపర్ లీకేజీలకు ఇక కఠిన చర్యలు

పేపర్ లీక్ చేస్తే 5నుంచి పదేళ్ల జైలు

కోటి వరకు జరిమానా విధింపు

అమల్లోకి వచ్చిన ప్రివెన్షన్ యాక్ట్

2వ పేజీలో



2వ పేజీలో

# దాడికి గురైన ఈశ్వరమ్మకు జూపల్లి పరామర్శ

సాయంగా 2 లక్షలు అందిస్తామని ప్రకటన

# హెల్త్ టూరిజం హబ్‌గా తెలంగాణ

- శంషాబాద్ సమీపంలో సకల వసతులో మెడికల్ హబ్
- బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి సేవలకు ప్రశంసలు
- 24వ వార్షికోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

తెలంగాణను మెడికల్ టూరిజం హబ్‌గా ఏర్పాటు చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇక్కడ అత్యంత అధునాతన ఆస్పత్రులు ఉన్నాయని, వాటిని కనెక్ట్ చేయాల్సి ఉందన్నారు. ఇందుకోసం మెడికల్ టూరిజం ప్రతిపాదన ఉందన్నారు. సీఎం హోదాలో తాను నిత్యం 18 గంటలు పనిచేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ 24వ వార్షికోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆలోచనను కుటుంబ సభ్యులు కార్యరూపంలో పెట్టారని చెప్పారు. క్యాన్సర్ ను అరికట్టాలనేది గొప్ప ఆలోచన అని అన్నారు.



వార్త 2లో

# సింగరేణికి అండగా ఉంటా

- అనవసరంగా విమర్శలు చేస్తే సహించం
- సింగరేణిని మభ్య పెట్టి లబ్ది పొందిన బిఆర్ఎస్
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కేంద్రమంత్రిగా సింగరేణికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. 'సింగరేణి కార్మికులకు అన్ని రకాలుగా అండగా ఉంటానని అన్నారు.న సింగరేణిని రక్షించాల్సిన బాధ్యత 49 శాతం వాటా ఉన్న కేంద్రంపై కూడా ఉంది. ఆ సంస్థకు లాభం చేకూర్చే పని కేసీఆర్, కేటీఆర్, భారాస ప్రభుత్వం ఏనాడూ చేయలేదన్నారు. ఉద్యోగులకు, కార్మికులకు సొంత ఇంటి పథకం అంటూ మభ్యపెట్టారు. వైద్య సదుపాయం, కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులరైజ్, కోల్ ఇండియా కార్మికుల తరహా జీతాలు వంటి హామీలన్నీ తుంగలో తొక్కారు. తెలంగాణ బిడ్డగా సింగరేణి ప్రయోజనాలే నాకు ముఖ్యం. వేర్వేరు రాష్ట్రాల్లో ఏ ప్రభుత్వం ఉన్నా సరే సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని అన్నారు. రానున్న రోజుల్లో మనం కూడా ఆత్మనిర్భర్‌ను స్ఫూర్తిగా తీసుకొని సొంత కాళ్లపై నిలబడాలి. దేశంలో బొగ్గు ఉత్పత్తి మరింత పెరగాల్సి ఉంది. ఆ దిశగా నరేంద్రమోదీ ప్రభుత్వం పనిచేస్తోంది. అభివృద్ధికి అడ్డుపడొద్దని ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేస్తున్నా. త్వరలోనే సింగరేణికి సంబంధించిన అన్ని అంశాలపై సమీక్ష నిర్వహిస్తా. కోల్ ఇండియా కూడా వేలంలో పాల్గొంటోంది. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం చట్టం చేశాం. రాష్ట్రంలోని బొగ్గు గనులకు వేలం వేసుకోవాలని కేంద్రం ఎన్నోసార్లు చెప్పినప్పటికీ పట్టించుకోలేదు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రూ.2వేల కోట్ల ఆదాయం కోల్పోయాం. చట్టంతో మాకేం సంబంధం అని ఇవాళ భారాస నేతలు మాట్లాడుతున్నారు. చట్టం చేసిన సమయంలో వారు సభలోనే ఉన్నారు. దానికి మద్దతు ప్రకటించారు. సింగరేణి విషయంలో ప్రశ్నిస్తున్న నేతలు మైన్స్ వేలంలో ఎందుకు పాల్గొనలేదో సమాధానం చెప్పాలి. ఐరన్ ఓర్, సున్నపురాయి గనులకు వేలం వేయకుండా నిర్లక్ష్యం చేశారు. ఓడిపోయామనే బాధలో కేటీఆర్ ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. ఆయన వ్యాఖ్యలపై జాలి చూపించాలి' అని కిషన్‌రెడ్డి అన్నారు.





2వ పేజీలో

# ఉద్యోగాలపై క్యాబినేట్‌లో చర్చించ లేదెందుకు?

నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నా పట్టించుకోరా సిఎం రేవంత్ రెడ్డికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు లేఖ

# మునుపెన్నడూ రూ. 2 లక్షల రుణ మాఫీ చేయలే

సిఎం రేవంత్ రెడ్డిది సాహసోపేత నిర్ణయం

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అభినందన



నల్లగొండ, అక్షిత ప్రతినిధి :

ఏకబిగిన రెండు లక్షల రుణమాఫీ గతంలో ఎవరు చేయలేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వాలు చేసిన రుణమాఫీ వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం కలగలేదన్నారు. రెండు లక్షల రుణమాఫీ దేశంలో ఏ ప్రభుత్వం కూడా అమలు చేయలేదని ఆయన వ్యాఖ్యానించారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజర్యారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ నిర్ణయం తీసుకున్న సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. రైతులకు సంబంధించిన ఏ విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం రాజీపడదని, రైతు భరోసా ఏ విధంగా చేయానే దానిపై ప్రభుత్వం కమిటీ వేసిందన్నారు. రెండు లక్షల రుణమాఫీ అందుకుంటున్న రైతులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా.. జిల్లాలో ఏ గ్రామంలో కూడా మిషన్ భగీరథ పథకం అందడం లేదని, ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులతో సమీక్ష నిర్వహించి పూర్తిస్థాయిలో తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# అనర్హులు కార్డులు ఉంటే వాపస్ చేయాలి

4వ పేజీలో





# గంగుల కూడా కాంగ్రెస్‌లో చేరుతారు

మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి లీక్

శ్రీధర్‌బాబుతో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి భేటీ

చేరికలపై జోరుగా సాగుతున్న ఊహాగానాలు

వార్త 2లో



# బిజెపిలో అధ్యక్ష పదవిపై పోటాపోటీ

వార్త 2లో

# తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు

## బొగ్గు గనుల వేలం నిదర్శనం

## కాంగ్రెస్, బీజేపీ తోడు దొంగలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్, బిజెపిలు తోడుదొంగలని, సీఎం రేవంత్ రెడ్డిపై, ఆయన చెబుతున్న అబద్దాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి గద్దెపై రేవంత్ ఎక్కిన తర్వాత కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టుపెడుతున్న తీరు ప్రతి ఒక్క తెలంగాణ పౌరుడు గమనిస్తున్నారని చెప్పారు. రేవంత్, ఆయన ప్రభుత్వం చేస్తున్న అబద్దాల ప్రచారం చూసి జోసెఫ్ గోబెల్స్ కూడా తన సమాధిలోనే తలదించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. 60 ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని పోరాటం చేసి తెలంగాణ సాధించుకున్న పార్టీ తమదన్నారు. మరోవైపు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వినకుండా వాటిని క్రూరంగా అణిచి, వేల మందిని చంపిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, తమ ప్రభుత్వం తెలంగాణలోని బొగ్గు గనుల అమ్మకాన్ని ఎల్లప్పుడూ వ్యతిరేకించిందన్నారు. అందుకే ప్రభుత్వం ఏ రోజూ వేలంలో పాల్గొనలేదని చెప్పారు. కానీ నేడు కాంగ్రెస్ పార్టీ నిస్సిగ్గుగా వేలంలో పాల్గొని తెలంగాణ ప్రయోజనాలను దెబ్బ కొడుతుందని తెలిపారు. గతంలో కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో తెలంగాణ బొగ్గు గనులను వేలం వేసిందని, కానీ బీఆర్ఎస్ వ్యతిరేకించడంతో ఇప్పటిదాకా అక్కడ నుంచి ఒక ట్టటెడు బొగ్గు కూడా ఆ కంపెనీలు ఎత్తలేదని తెలిపారు. వేలంలో గనులను దక్కించుకున్న రెండు కంపెనీలు కేవలం బీఆర్ఎస్ పార్టీ సింగరేణి ప్రయోజనాల కోసం నిలబడడంతోనే మైనింగ్ ప్రారంభించలేదన్నారు. కేంద్రంలోని బీజేపీ.. గనులను కేటాయించినా, కేవలం రాష్ట్ర ప్రభుత్వ కఠిన వైఖరి, నిబద్ధత వల్లనే ఆ కంపెనీలు సింగరేణి బొగ్గును తవ్వలేకపోయాయని చెప్పారు. ఆ పూర్తి క్రెడిట్ బీఆర్ఎస్‌కు దక్కుతుందన్నారు. కానీ రేవంత్ పేర్కొన్న ఆ రెండు కంపెనీలు మహారాష్ట్రలో కాంగ్రెస్, శివసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు టాక్లి, జెన, బెల్లోర గనులను దక్కించుకున్న విషయం మర్చిపోవద్దని హితవు పలికారు.తెలంగాణ ప్రజల హక్కులను, ఆస్తులను, వనరులను తాకట్టు పెట్టడంలో కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు తోడుదొంగల్లా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే నదీ జలాల వాటాను వదులుకున్న కాంగ్రెస్ తీరును రాష్ట్ర ప్రజలు తెలుసుకున్నారని చెప్పారు. తాజాగా బీజేపీకి అందిస్తున్న సహకారంతో సింగరేణి సంస్థను ప్రైవేటుపరం చేయాలన్న కుట్ర అందరికీ తెలిసిపోయిందని వెల్లడించారు. గనుల వేలంలో పాల్గొన్న మిమ్మల్ని, మీ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని తెలంగాణ చరిత్ర క్షమించదని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రానికి మీరు, మీ జాతీయ పార్టీలు చేస్తున్న ద్రోహానికి ప్రజలు సరైన సమయంలో ప్రజలు బలమైన గుణపాఠం చెప్తారని కేటీఆర్ అన్నారు.

# దాడికి గురైన ఈశ్వరమ్మకు జూపల్లి పరామర్శ

## సాయంగా 2 లక్షలు అందిస్తామని ప్రకటన

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి :**

కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లిలో దాడికి గురైన చెంచు మహిళ ఈశ్వరమ్మను మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించారు. నాగర్‌కర్నూల్ జిల్లా దవాఖానలో చికిత్స పొందుతున్న ఆమెను పరామర్శించిన మంత్రి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఆమెకు అండగా ఉంటుందని చెప్పారు. తక్షణ సహాయంగా రూ.2 లక్షలు, ప్రభుత్వం తరఫున కొంత భూమి ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈశ్వరమ్మ పిల్లలను రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పిస్తామని తెలిపారు. ఆమెను శారీరకంగా, మానసికంగా హింసించిన వారికి చట్టపరంగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏం జరిగిందంటే.. ఈశ్వరమ్మ, భర్త ఈదన్న తమ వ్యవసాయ భూమిని అదే గ్రామానికి చెందిన వెంకటేశ్ అనే వ్యక్తికి కౌలుకు ఇచ్చారు. ఆ భూమిలో వెంకటేశ్ ఫిల్టర్ ఇసుక తయారీ కేంద్రం పెట్టుకోగ తన దగ్గరే ఈదన్న, బాధితురాలు ఈశ్వరమ్మ పని చేసేవారు. ఒక రోజు భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో ఈశ్వరమ్మ తన పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో ఈశ్వరమ్మ పనికి రావట్లేదని యజమాని వెంకటేష్.. ఈశ్వరమ్మను పుట్టింటి నుండి తీసుకొచ్చి తన దగ్గరే గదిలో బంధించి పాశవికంగా దాడి చేశాడు. ఈశ్వరమ్మను మర్మంగాలపై కారం చల్లి, డీజిల్ పోసి నిప్పంటించి, కర్రలతో తీవ్రంగా కొట్టడంతో ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఈశ్వరమ్మను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# పేపర్ లీకేజీలకు ఇక కఠిన చర్యలు

## పేపర్ లీక్ చేస్తే 5నుంచి పదేళ్ల జైలు

## కోటి వరకు జరిమానా విధింపు

## అమల్లోకి వచ్చిన ప్రివెన్షన్ యాక్ట్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

దేశంలో వరుస పేపర్ లీకులతో సతమవుతున్న కేంద్రం ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ మొదలుపెట్టింది. పేపరు లీకేజీలకు కారణమైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకునేందుకుగాను యుద్ధప్రాతి పదికన 'ది పబ్లిక్ ఎగ్జామినేషన్స్(ప్రివెన్షన్ ఆఫ్ అన్ ఫెయిర్ మీన్స్)యాక్ట్-2024ను అమల్లోకి తీసుకొచ్చింది. ఇది జూన్ 21 నుంచి అమల్లోకి వచ్చినట్లు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందుకు సంబంధించి న్యాయశాఖ నిబంధనలు రూపొందిస్తోందని, త్వరలో నోటిఫై చేస్తామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన ఆ వ్యాఖ్యలు చేసిన 24 గంటల్లోపే కేంద్ర సిబ్బంది, వ్యవహారాలశాఖ ఈ చట్టాన్ని అమల్లోకి తెస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. దీని ప్రకారం ఎవరైనా చట్టవిరుద్ధంగా పరీక్ష పేపర్లను అందుకున్నా, ప్రశ్నలు, జవాబులను లీక్ చేసినా, పరీక్ష రాసే వారికి అనుచితంగా సాయం చేసినా, కంప్యూటర్ నెట్‌వర్క్‌ను ట్యాంపరింగ్ చేసినా, నకిలీ పరీక్షలు నిర్వహించినా, నకిలీ ప్రవేశపరీక్ష కార్డులు జారీ చేసినా నేరంగా పరిగణిస్తారు. పేపరు లీక్ చేసేవాళ్లకు 5 నుంచి 10 సంవత్సరాల వరకు జైలుశిక్షతోపాటు రూ.కోటి వరకు జరిమానా విధించే వెసుబాటు ఉంది. ఇందులో భాగస్వాములు వ్యవస్థీకృత నేరానికి పాల్పడినట్లు రుజువైతే.. వారి ఆస్తులనూ జప్తు చేస్తారు. పరీక్ష నిర్వహణకు అయిన ఖర్చునూ వారినుంచే వసూలు చేస్తారు. ఈ కొత్త చట్టం ప్రకారం పేపర్ లీకేజీకి పాల్పడినా, మాల్ ప్రాక్టీస్ చేసినా, నకిలీ వెబ్‌సైట్లు తెరిచినా గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.కోటి వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుంది. యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ, ఆర్ఆర్‌బీ, ఐబీపీఎస్, ఎన్‌డీఏ తదితర పోటీ పరీక్షలతో పాటు నీట్, జేఈఈ, సీయూఈటీ వంటి ఎంట్రన్స్ టెస్టులకు సైతం చట్టం వర్తించనుంది. పేపర్ లీక్ కేసుల్లో దోషులుగా తేలే వారికి కనీసం మూడు నుంచి ఐదేళ్ల జైలు శిక్ష పడుతుంది. అయితే పేపర్ లీక్ వ్యవహారాల్లో వ్యవస్థీకృత నేరాలకు పాల్పడిన వారికి ఐదు నుంచి పదేళ్ల జైలుశిక్ష విధించాలని బిల్లులో పెట్టారు. విద్యార్థులు, ఉద్యోగార్థుల భవిష్యత్‌తో ఆడుకోవడమే కాబట్టి.. ఇలాంటి నేరాలు చేసే వారికి భవిష్యత్ లేకుండా చేసేలా శిక్షలు ఉంటాయి. పరీక్షల నిర్వహణ బాధ్యతలను చేపట్టే సర్వీస్ ప్రొవైడర్ సంస్థలు పేపర్ లీక్ చేసినట్లు తేలితే వాటికి రూ.కోటి వరకు జరిమానా విధిస్తారు. పరీక్ష నిర్వహణకు అయిన ఖర్చునంతా సంస్థ నుంచి రికవర్ చేయాలనే ప్రతిపాదనను కూడా ఈ బిల్లులో పొందుపరిచారు. ఇలాంటి సంస్థపై పరీక్షలు నిర్వహించకుండా నాలుగేళ్ల పాటు బ్యాన్‌ను కూడా విధిస్తారు.

# హెల్త్ టూరిజం హబ్‌గా తెలంగాణ

## శంషాబాద్ సమీపంలో సకల వసతులో మెడికల్ హబ్

## బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి సేవలకు ప్రశంసలు

## 24వ వార్షికోత్సవంలో

## సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణను మెడికల్ టూరిజం హబ్‌గా ఏర్పాటు చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇక్కడ అత్యంత అధునాతన ఆస్పత్రులు ఉన్నాయని, వాటిని కనెక్ట్ చేయాల్సి ఉందన్నారు. ఇందుకోసం మెడికల్ టూరిజం ప్రతిపాదన ఉందన్నారు. సీఎం హోదాలో తాను నిత్యం 18 గంటలు పనిచేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ 24వ వార్షికోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆలోచనను కుటుంబ సభ్యులు కార్యరూపంలో పెట్టారని చెప్పారు. క్యాన్సర్‌ను అరికట్టాలనేది గొప్ప ఆలోచన అని అన్నారు. భవిష్యత్‌లోనూ బసవతారకంకు తోడుంటామని చెప్పారు. ఆస్పత్రి విస్తరణకు సహకరిస్తామని చెప్పారు. నిత్యం ఎంతో మందికి ఆస్పత్రి సేవలందిస్తుందని తెలిపారు. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు పక్కన భూమి తీసుకుని మెడికల్ హబ్‌గా పెద్ద ఆస్పత్రులు కట్టిస్తామని తెలిపారు. హైదరాబాద్ కు వస్తే జబ్బు నయమౌతుందనేలా చేస్తామని అన్నారు. అభివృద్ధి సంక్షేమంలో తెలుగు రాష్ట్రాలు పోటీ పడుతాయని తెలిపారు. 24వ వార్షికోత్సవానికి బాలకృష్ణ ఆహ్వానించారని 30 వ వార్షికోత్సవానికి కూడా తానే వస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బసవతారకం ఆసుపత్రి లక్షలాది మందికి సేవలందిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నిస్వార్థంగా పేదలకు సేవలందించేందుకు ఆసుపత్రిని నిర్మించారని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబుతో అభివృద్ధిలో పోటీపడే అవకాశం నాకు వచ్చింది. ఆయన 18 గంటలు పనిచేసి.. నేను 12 గంటలు పని చేస్తే సరిపోదు. తెలంగాణ రాష్ట్ర నేతలు, అధికారులు కూడా 18 గంటలు పని చేయాల్సిందే. అభివృద్ధిలో తెలుగు రాష్ట్రాలు పోటీ పడాలి.. ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలి. హెల్త్ టూరిజం హబ్ ఏర్పాటు చేయాలని చూస్తున్నాం అని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి తెలిపారు. అన్ని రకాల వైద్యసేవలు అందించేందుకు హెల్త్ టూరిజం హబ్ ఉంటుందన్నారు. అందులో బసవతారకం ఆసుపత్రికి తప్పకుండా స్థానం ఉంటుంది. వెయ్యి ఎకరాల్లో హెల్త్ టూరిజం హబ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచంలోని ఎవరైనా హైదరాబాద్‌కు వస్తే అన్ని రకాల వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. ఎన్టీఆర్ ఆలోచనలో ఏర్పాటైన ఈ ఆసుపత్రి 24 ఏళ్లుగా కోట్లాది మందికి సేవ చేయడం ఆనందదాయకమని రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించేందుకు చంద్రబాబు నాయుడు ఆసుపత్రిని పూర్తి చేసి పేదలకు సేవలు అందించడం అభినందనీయమన్నారు. నిరుపేదలకు వైద్యసేవలు అందించాలన్న ఎన్టీఆర్ ఆశయాలను అమలు చేయడం చూసి స్వర్గం నుంచి మనల్ని ఆశీర్వదిస్తానన్నారు. నిరుపేదలకు క్యాన్సర్ వ్యాధిని నయం చేసేందుకు వైద్యరంగంలో విశేష కృషి చేసిన ఎన్టీఆర్ బసవతారం ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆసుపత్రికి సంబంధించి ఎలాంటి సహకారం అందించాలన్నా మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఆసుపత్రి ఛైర్మన్ బాలకృష్ణ హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమంలో చంద్రబాబు నాయుడుతో పోటీపడే అవకాశం వచ్చిందన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలుగు రాష్ట్రాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలవాలన్నారు. ఎన్టీఆర్‌కు రాజకీయాలు, సంక్షేమం వారసత్వంగా వచ్చాయి.రెండు కిలోల బియ్యంతో బసవతారకం ఆస్పత్రిని నిర్మించి పేదలకు అండగా నిలిచారని ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ మొదటి తరం అయితే, రెండో తరం చంద్రబాబు, బాలకృష్ణ అని, మూడో తరం లోకేష్, భరత్ అని రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ మూడో తరం కూడా దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తు న్నట్లు తెలిపారు. నందమూరి తారక రామారావు భార్య, బాలకృష్ణ తల్లి బసవతారకం క్యాన్సర్‌తో మరణించారు. ఆ సమయంలో క్యాన్సర్ చికిత్స అందుబాటులో లేదు. దీంతో కేన్సర్ బారిన పడిన పేదలు వైద్యం చేయించుకోలేకపోతున్నారు. అందుకే పేదలకు వైద్య సహాయం అందించేందుకు ఎన్టీఆర్ ఈ బసవతారకం ఆసుపత్రిని ప్రారంభించారు. డొనేషన్‌తో నడిచే ఈ ఆసుపత్రిలో పేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందుతుంది. అందుకే అన్ని ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి క్యాన్సర్ రోగులు వచ్చి చికిత్స పొందుతున్నారు. క్యాన్సర్ మహమ్మారి ప్రజలను పట్టి పీడిస్తోందని బసవతారకం ఆసుపత్రి ఛైర్మన్, మేనేజింగ్ ట్రస్టీ నందమూరి బాలకృష్ణ అన్నారు. ఆసుపత్రి సేవల విస్తరణ కోసం సీఎం రేవంత్‌రెడ్డి సహకారం కోరగానే అంగీకరించారని చెప్పారు. దాతల సహకారంతో ఆసుపత్రి ఈ స్థాయికి చేరుకుందని తెలిపారు. సేవలను మరింత విస్తరించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, డా.నోరి దత్తాత్రేయుడు పాల్గొన్నారు.

# ఉద్యోగాలపై క్యాబినేట్‌లో చర్చించ లేదెందుకు?

## నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నా పట్టించుకోరా

## సిఎం రేవంత్ రెడ్డికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే

## హరీష్ రావు లేఖ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

గ్రూప్స్ అభ్యర్థుల, నిరుద్యోగుల డిమాండ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు శనివారం బహిరంగ లేఖ రాశారు. గ్రూప్స్ అభ్యర్థులు, నిరుద్యోగులకు క్యాబినెట్ సమావేశంలో న్యాయం చేసేలా నిర్ణయాలు తీసుకుంటుంటారని ఎదురుచూశామని అన్నారు. గ్రూప్ అభ్యర్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు, సమస్యల గురించి ఎలాంటి చర్చ లేకుండా క్యాబినెట్ సమావేశం ముగించారని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి మరిచారని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు నెలకు రూ.4,000 భృతి ఇస్తామని మాట ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇప్పటికే ఆరు నెలలు దాటిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన ఉద్యోగాలకు రేవంత్ రెడ్డి నియామక పత్రాలను ఇచ్చారు తప్ప కొత్తగా ఒక్క ఉద్యోగం కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. మిమ్మల్ని నమ్మి అధికారంలోకి తీసుకొచ్చిన నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం రోడ్డున పడి అర్తనాదాలు చేయాల్సిన పరిస్థితికి తెచ్చారని చెప్పారు. గ్రూప్ 1, డిఎస్సీ తదితర ఉద్యోగాల కోసం చేపట్టిన నియామక పక్రియ కూడా ఉద్యోగార్థులకు చాలా ఇబ్బంది కరంగా మారిందన్నారు. కనీసం వారు చేస్తున్న విజ్ఞప్తిని వినే పరిస్థితిలో కూడా ప్రభుత్వం లేకపోవడం శోచనీయమన్నారు. మెయిన్స్‌కు 1 : 50 నిష్పత్తిలో కాకుండా, 1 : 100 నిష్పత్తిలో అభ్యర్థులను అనుమతించాలని కోరారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించిన గ్రూప్ 2 నోటిఫికేషన్‌లో 1:15 గా పేర్కొన్నప్పటికీ, అభ్యర్థుల కోరిక మేరకు 1:100 నిష్పత్తిలో మెయిన్స్‌కి ఎంపిక చేశారని గుర్తుచేశారు. గ్రూప్ 2కు రెండు వేల ఉద్యోగాలు, గ్రూప్ 3కి మూడు వేల ఉద్యోగాలు అదనంగా కలుపుతామని రేవంత్ మాట ఇచ్చారని.. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోటీ పరీక్షల మధ్య కాలవ్యవధి చాలా తక్కువ ఉండడం వల్ల అభ్యర్థులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఉద్యోగ నియామకాల పరీక్షల తేదీల మధ్య ఎక్కువ వ్యవధి ఉండేలా షెడ్యూల్ సవరించాలని హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు.

# గంగుల కూడా కాంగ్రెస్‌లో చేరుతారు

## మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి లీక్

## శ్రీధర్‌బాబుతో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి భేటీ

## చేరికలపై జోరుగా సాగుతున్న ఊహాగానాలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అధికార పార్టీలో చేరికలు మొదలు కావడంతో ఇప్పుడు ఎవరెవరు చేరుతారా అన్న వార్తలు వెలుగు చూస్తున్నాయి. తాజాగా కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. వచ్చే నెల 2వ తేదీన రాష్ట్ర కేబినెట్ విస్తరణ ఉంటుందని.. ఈ సారి విస్తరణలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి లభిస్తుందని అన్నారు. అసెంబ్లీ ఆవరణలో మీడియాతో చిట్ చాట్ చేశారు. త్వరలోనే రైతు రుణమాఫీ చేయబోతున్నామని, మాజీ మంత్రి హరీశ్ రావు తన రాజీనామా పత్రాన్ని రెడీ చేసుకోవాలని సూచించారు. ఒకే సారి 31 వేల కోట్ల రూపాయలను రుణమాఫీ చేయబోతున్నామని అన్నారు. 2014 నుండి 2023 వరకు బిఆర్ఎస్ సర్కార్ ఎంత రుణమాఫీ చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదిలావుంటే ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డితో పాటు మరికొంత మంది కూడా చేరుతారని అంటున్నారు. అయితే జీవన్ రెడ్డితో పాటు కొంతమంది నిజామాబాద్ నాయకులు ఈ ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు. పార్టీ మారారని చెప్పి మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డిపై జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు.పోచారం శ్రీనివాస రెడ్డి, లక్ష్మి పుత్రుడు కాదు లంక పుత్రుడని విర్శించారు.పోచారం గురించి, అతని కుటుంబ సభ్యుల గురించి దండుపాళ్యం ముఠా అంటూ మాట్లాడిన రేవంత్ ఇప్పుడు సిగ్గు లేకుండా కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నాడని మండిపడ్డారు. ఈ ప్రెస్ మీట్‌లో మాట్లాడిన ఆశన్నగారి జీవన్ రెడ్డి నేరుగా మంత్రి శ్రీధర్ బాబును కలవడానికి వెళ్లారు. బీఆర్ఎస్ నేతలపై పార్టీ మార్పు ప్రచారాలు విస్తృతంగా జరుగుతున్న సమయంలో ఇలా రహస్యంగా శ్రీధర్ బాబును కలిసేదుకు వెళ్లడంతో ఆయనపైనా పుకార్లు ప్రారంభమయ్యాయి. శ్రీధర్ బాబుతో మాట్లాడుతున్న దృశ్యాలు వెలుగులోకి రావడంతో జీవన్ రెడ్డి కూడా పార్టీ మారేందుకు చర్చలు జరుపుతున్నారన్న ప్రచారం ప్రారంభమయింది. తెలంగాణ సెంటిమెంట్ వేడిలో ఆర్మూరు నుంచి రెండు సార్లు గెలిచిన జీవన్ రెడ్డి గత ఎన్నికల్లో మూడో స్థానంలో ఉన్నారు. దీంతో ఆయన రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థకమయింది. ఆయన వ్యాపారాలు, రాజకీయాలు కలిసిపోవడంతో అనేక సమస్యలు వస్తున్నాయి. ఆర్మూరులో ఆర్టీసీ స్థలంలో నిర్మించిన మాల్ కు లీజు కట్టకపోడంతో సీజ్ చేశారు. కోర్టుకెళ్లి ఎలాగోలా అనుమతులు తెచ్చుకున్నారు. ఇంకా పలు కబ్జా కేసులు వెలుగులోకి వస్తున్నాయి. ఎర్రవెల్లి దగ్గర భూమి విషయంలో కేసు కూడా నమోదయింది. పరిస్థితులు రాను రాను క్లిష్టంగా మారుతూండటంతో ఆయన కూడా పార్టీ మారే ఆలోచనలో ఉన్నారని చెబుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ రాజకీయ భవిష్యత్ పై పార్టీ నేతలు ఆందోళనలో ఉన్నారు. వచ్చే ఎన్నికల నాటికి సీట్ల సంఖ్య పెరుగుతుందని.. డీలిమిటేషన్‌లో సీట్లు 175 అవుతాయన్న అంచనాల్లో ఉన్నారు. అందుకే సీట్ల సమస్య రాదని ఇప్పుడే పార్టీలో చేరిపోవడం మంచిదని కొంత మంది అనుకుంటున్నారు. ఈ అంశంపై జీవన్ రెడ్డి ఇంకా స్పందించలేదు.

# బిజెపిలో అధ్యక్షపదవిపై పోటాపోటీ



## రాజాసింగ్ వీడియోతో పార్టీలో కలకలం

## అదిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్న రఘునందన్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీజేపీ రాష్ట్ర కొత్త అధ్యక్షుడి నియామకంపై బిజెపిలో కలకలం రేగుతోంది. ఓ వైపు ఢిల్లీలో కొందరు పైరవీలు చేస్తుండగా, తాజాగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వీడియో కలకలం రేపింది. ఈ క్రమంలో అధిష్టానం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటామని మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. 'పార్టీ అధిష్ఠానం ఆదేశాలను తప్పకుండా పాటిస్తాను. కండువా కప్పుకున్న రోజు నుంచే నేను పార్టీ కార్యకర్తను. కొత్తగా వచ్చిన నేతలకు పదవి రాదు అనేది ఏమి లేదు. హిమంత బిశ్వశర్మకు సీఎం పదవే వచ్చింది. క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేస్తాను. ప్రజాస్వామ్యంలో ఎవరైనా అభిప్రాయాలు చెప్పవచ్చని అన్నారు ఈ క్రమంలోనే రాజాసింగ్ తన అభిప్రాయం చెప్పారు' అని అన్నారు.తెలంగాణ రాజకీయాలపైనా ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో గొర్రెల స్కాం, ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ అయిన అధికారులు అంతా కేసీఆర్ పేరే చెబుతున్నారని అన్నారు. అన్ని వేళ్లు కేసీఆర్‌వైపే చూపిస్తున్నాయని చెప్పారు. త్వరలోనే కేసీఆర్ ఇంటికి ఈడీ రాక తప్పదని అన్నారు. ఇదిలావుంటే రాష్ట్ర బీజేపీలో గ్రూపుల లొల్లి కొనసాగుతోంది. రాష్ట్ర అధ్యక్ష పదవికోసం పలువురు లీడర్లు తమ వంత ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఢిల్లీ వెళ్లి అగ్రనేతలను కలిసి ఆశీస్సులు పొందుతున్నారు. మరికొందరు ఆర్ఎస్ఎస్ ద్వారా ప్రయత్నాలను ప్రారంభించారు. ఈ తరుణంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన కామెంట్లు సంచలనం రేకెత్తించాయి. ఆయన విడుదల చేసిన వీడియో హాట్ టాపిక్ గా మారింది. పరోక్షంగా ఎవరికి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వొద్దో ఈ వీడియోలో చెప్పేశారు. గత కాలంగా బీజేపీ స్టేట్ చీఫ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో రాజాసింగ్ కు గ్యాప్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. గతంలో బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు రెగ్యులర్ గా నాంపల్లి ఆఫీసుకు వచ్చి ప్రెస్ మీట్లు పెట్టిన రాజాసింగ్ ఇప్పుడు ఆఫీసు రావడం లేదు. గోషామహల్ ఎమ్మెల్యేగా గెలిచిన రాజాసింగ్ కు పార్టీ ఫ్లోర్ లీడర్ పదవిని ఇస్తారనే చర్చకూడా సాగింది. అయితే రకరకాల కారణాలతో కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన ఏలేటి మహేశ్వర్ రెడ్డికి ఫ్లోర్ లీడర్ పోస్టు అప్పగించారు. దీంతో ఆయన అలకబూనారని తెలుస్తోంది. తర్వాత పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. హైదరాబాద్ ఎంపీగా అభ్యర్థిగా కొంపెల్ల మాధవీలతను ప్రకటించిన నేపథ్యంలో రాజాసింగ్ చేసిన కామెంట్లు కలకలం రేపాయి. ఇటీవల హైదరాబాద్ లో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ల సన్మానం కోసం నిర్వహించిన 'సెల్యూట్ తెలంగాణ' సభకు కూడా రాజాసింగ్ హాజరు కాలేదు. మరుసటి రోజు (నిన్న) ఆయన ఓ వీడియో విడుదల చేశారు. ఇందులో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి ఎంపిక ఎలా ఉండాలో చెప్పారు. ఈ వీడియో సందేశం చూసిన వారికి ఎవరిని నియమించవద్దో డైరెక్టుగానే చెప్పినట్టు అర్థమవుతోంది. ఈ వ్యాఖ్యల వెనుక ఉన్నదెవరు? ఎవరు పరోక్షంగా రాజాసింగ్ తో చెప్పించారనేది చర్చనీయాంశంగా మారింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షపదవి రేసులో ఐదుగురు నేతలున్నారు. ఎవరిక వారుగా తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారని తెలుస్తోంది.

## రేపటి పౌరుల భవిష్యత్తు

# మద్యానికి దాసోహమేనా







**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా నగర పరిధిలోని మురికి వాడల్లో మద్యం తో సహా గంజాయి విచ్చలవిడి గా పొద్దుగాల రాత్రి అనే తేడా లేకుండా అక్రమ మద్యం ఏరులై పారుతుంది. అడ్డు అదుపు లేకుండా, రాత్రి, పగలు తేడా లేకుండా మద్యం అమ్మకాలు జరిపి అమాయక ప్రజలను పీడిస్తున్నారు.బెల్టుషాపులను నియంత్రించే ఎక్సైజ్ అధికారులకు చేతులు తడపడంతో ఆ వైపు కన్నెత్తి చూడక పోవడాన్ని ప్రజలు తప్పు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఏ గ్రామంలో చూసిన బెల్టుషాపులు దర్శనమిస్తున్నాయి. దీని వల్లనే రాష్ట్రానికి అధిక ఆదాయం వస్తుందని అతిగా ప్రాధాన్యత కల్పిస్తుందని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి ప్రభుత్వాలు ప్రకటించే సంక్షేమ కార్యక్రమాలు ముందుకు సాగాలంటే గత ప్రభుత్వం అనుసరించిన విధానాలు కంటే ప్రస్తుత ప్రభుత్వం ఇంకా సులువైన వెసులుబాటు కల్పించి మద్యం అమ్మకాలను భారీగా పెంచుకున్నదని తద్వారా రాష్ట్రం లో శాంతి భద్రతలకు కూడా నష్టం వాటిల్లి న్యాయం చేయవలసిన వ్యవస్థలు ప్రజల పాలిట రాబందువుగా మారినట్టు ప్రజలు అనుకుంటున్నారు.గ్రేటర్ నగరం పరిది లోని పలు కార్పొరేట్ కాలేజీలు,మురికివాడల్లో ప్రజలకు ప్రత్యేక వాహనాల్లో మద్యం నేరుగా బెల్టుషాపులకు సరఫరా చేస్తున్నారు. రైల్వే,బస్ స్టాండ్ లలో గంజాయి సైతం విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తూ విద్యార్థులే టార్గెట్ గా కళాశాలల ను వేదికలుగా చేసుకుని నగర శివారులోని గ్రామాల నుండి వేరే జిల్లాలు, రాష్ట్రల్లో నుండి దిగుమతి చేస్తున్నారు.ఇటీవల పట్టుబడుతున్న గంజాయి ముఠాలు అదే రుజువు చేస్తున్నాయని ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు చోద్యం చేస్తుండడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని నగర జీవులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్థానికంగా ఉండే వైన్స్ నుండి ఇష్టానుసారంగా నిర్వహిస్తున్న బెల్టు షాపుల యాజమాన్యం పై చర్యలు చేపట్టి, ఆటోలను వెంటనే సీజ్ చేయాలి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎక్సైజ్ అధికారులపై వరంగల్ సిపి వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.లేకపోతే యువత పూర్తిగా చెడిపోయి దొంగతనాలకు,చైన్ స్నా లకు పాల్పడి జల్సా కోసం అన్మాదులుగా మారే ప్రమాదం ఉన్నదనీ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

### యువత మద్యంకు బానిసలయ్యే ప్రమాదం

గల్లీ గల్లీలో బెల్టుషాపులు వెలసిన నేపథ్యంలో భావి తరానికి భారత పౌరులుగా పిలువబడే యువత కూడా మద్యం కు బానిసై పోయే ప్రమాదం నూటికి నూరు శాతం కనిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మద్యం అమ్మకాలు జరిపే వారికి ప్రోత్సహించడం సరికాదని యువత భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలంటే బెల్టు షాపులను తొలగించాలని అంటున్నారు. లేకపోతే సందు గొందుల్లో పాడుబడ్డ బిల్డింగుల్లో స్మశానాల్లో యువత నిర్వీర్యం అయ్యే ప్రమాదమే కాకుండా సమాజ నిర్మాణం లో దుష్ప్రభావాలు ఎక్కువ కావచ్చని ప్రజలు ఆందోళన చెందుతున్నారు తాత్కాలిక ఆదాయ మార్గం కోసం అధికారాలు నిలుపుకోవడం కోసం ఏ ప్రభుత్వం చెసిన ఇది అందరి మీదా ప్రభావం చూపుతుందని ప్రభుత్వాలు గుర్తించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## బాదితులు సమస్యల పరిష్కారం కోసం అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి సీతక్క



**వరంగల్, అక్షిత బ్యూరో:**

మహబూబాబాద్ కలెక్టరేట్ కార్యాలయం అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష సమావేశం.కలెక్టరేట్ ఆవరణంలో వివిధ సమస్యల పై వచ్చిన బాధితులు తో మాట్లాడి పత్రాలను స్వీకరించిన మంత్రి..కలెక్టరేట్ లో మంత్రికి ఘన స్వాగతం పలికిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ప్రభుత్వ విఫ్...రామచంద్రనాయక్ .ఎంపి బలరాం నాయక్ ఎమ్మెల్యేలు.డాక్టర్ మురళీ నాయక్, కోరం కనకయ్య పాల్గొన్నారు.

## పల్స ఆంజనేయులు నివాళులు అర్పించిన సంకినేని



**అక్షిత బ్యూరో:**

భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పల్స మల్సూర్ గౌడ్ తండ్రి పల్స ఆంజనేయులు గౌడ్. ఇటీవల అనారోగ్యం కారణంగా చనిపోవడంతో పట్టణంలోని లక్ష్మీ గార్డెన్ లో నిర్వహించిన దశదిన కర్మ కు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసినివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబిద్, జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ, జిల్లా నాయకులు పగిళ్ల సుసింధర్ రెడ్డి, సంద్యాల సైదులు, అయితగాని జానయ్య గౌడ్, గోగుల రమేష్, మండల పార్టీ అధ్యక్షులు వెన్న శశిధర్ రెడ్డి, పోకల రాములు, పందిరి రామిరెడ్డి, పేర్వాల లక్ష్మణరావు మరియు జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ఉపేందర్ మాతృమూర్తి మృతి బాధాకరం..

**ఉపేందర్ కుటుంబానికి అండగా ఎలక్ట్రానిక్ మీడియా**

**11వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత**



**కోదాడ అక్షిత ప్రతినిధి**

జర్నలిస్ట్ ఉపేందర్ మాతృమూర్తి మృతి బాధాకరమని, కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు. కోదాడ మండలం కాపుగల్లు గ్రామానికి చెందిన టీవీ రిపోర్టర్ ఉపేందర్ గౌడ్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే 143 యూనియన్ జిల్లా అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం వారి స్వగ్రామంలో కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఉపేందర్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, అధైర్య పడవద్దని, 11వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఉపేందర్ కి అందించారు. ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లకు ఎవరికైనా ఆపద వస్తే సంఘం తరఫున ఎప్పుడు ముందుంటామని భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మరికంటి లక్ష్మణ్. గంధం వెంకటనారాయణ. తోటపల్లి నాగరాజు. నజీర్. చీమ శేఖర్. పవన్ కుమార్. సైదులు. శ్రీహరి. రామారావు. నజీర్. శ్రీనివాస్ అంజి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులు నీటి సరఫరా బంద్.....

**దేశాయిపేట ఫిల్టర్ బెడ్ పరిధి లో**

**పైపు లైన్ మరమత్తు పనులు....**

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ దేశాయిపేట ప్రతాప రుద్ర ఫిల్టర్ బెడ్ పరిధి లో పైపు లైన్ మరమత్తు పనులు కొనసాగుతున్నందున రెండు రోజులు (సోమ, మంగళ వారం) నీటి సరఫరా ఉండదని అట్టి ఫిల్టర్ బెడ్ పరిధి లోని ప్రాంతాల ప్రజలు సహకరించాలని బల్దియా ఈ ఈ.శ్రీనివాస్ రావు నేడొక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భం గా ఫిల్టర్ బెడ్ పరిధి లోని ప్రాంతాలైన దేశాయిపేట, కొత్తవాడ, ఆటో నగర్, పోచమ్మ మైదాన్ ఎల్ బి నగర్, కాశీబుగ్గ, కంటి హాస్పిటల్, ఎం జీ ఎం ఆసుపత్రి ఏరియా కే ఎం సి మట్టెవాడ, వరంగల్ చౌరస్తా, బట్టల బజార్, సంతోషి మాతా కాలనీ ఏరియా హంటర్ రోడ్, చార్ బౌలి గోవింద రాజులగుట్ట క్రిస్టియన్ కాలనీ, లేబర్ కాలనీ, ఎస్ ఆర్ టి ఎనుమాముల,ఆరేపల్లి, కొత్తపేట, గొర్రెకుంట, కీర్తి నగర్, పైడిపల్లి, మొగిలి చర్ల, ధర్మారం ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదని ప్రజలు గమనించి సహకరించాలని ఈ ఈ కోరారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఆపన్న హస్తం

**-రక్తస్రావం, తీవ్ర గాయాలతో బాధపడుతున్న క్షతగాత్రుడిని తన వాహనంలో ఆసుపత్రికి తరలింపు**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

రోడ్డు ప్రమాద బాధితుడికి నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ ఆపద్బాంధవుడిగా నిలిచారు. తన సొంత వాహనంలో ఆసుపత్రికి తీసుకెళ్లి సకాలంలో అత్యవసర వైద్యం అందే లాగా చేశారు.ప్రస్తుతం ఆ బాధితుడి ఆరోగ్యం నిలకడగా ఉంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా వెంకటగిరి క్రాస్ రోడ్ ఇందిరమ్మ కాలనీకి చెందిన విజయ్(35) వ్యక్తిగత పనిమీద ఖమ్మం నగరానికి వెళ్లి వస్తున్నాడు. ఈ క్రమంలో అతడు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని మరో వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో విజయ్ తీవ్రంగా గాయపడ్డాడు. రక్త స్రావం కూడా తీవ్రంగా అయింది. ఆచేతనంగా రోడ్డు మీద పడి ఉన్న అతడిని డాక్టర్ రాజశేఖర్ గౌడ్ చూసి చలించి పోయారు. అదే మార్గం మీదుగా తన వాహనంలో వస్తున్న డాక్టర్ రాజశేఖర్ గౌడ్ మరో మాట ఆలోచించకుండా విజయ్ ని తన వాహనంలో ఎక్కించుకున్నారు. అక్కడికక్కడ ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి అత్యవసర వైద్య విభాగంలో విజయ్ చికిత్స పొందుతున్నారు. విజయ్ తండ్రి వెంకటేశ్వర్లు భవన నిర్మాణ మేస్త్రి గా పని చేస్తున్నారు. సకాలంలో స్పందించి విజయ్ ప్రాణాన్ని కాపాడిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ను పలువురు నగరవాసులు అభినందించారు.

## చిత్రపటాలకు పాలాభిషేకం

నకెరెకల్ అక్షిత ప్రతినిధి

ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే వేముల చిత్రపటాలకు శనివారం పాలాభిషేకం చేశారు. మాధవరెడ్డి, రాచమళ్ళ జానయ్య, ఆరూరి సునంద యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగంపల్లి కిషోర్, నందిపాటి నర్సింహ, జోగు నరసింహ, సత్తయ్య, శ్రీను, దశరథ, శివ పాల్గొన్నారు.



## పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులను రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలి







**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**

పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులను రెవెన్యూ శాఖ లోకి తీసుకోవాలని పూర్వ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు టి శ్రీశైలం ప్రధాన కార్యదర్శి గుర్రాల బాలకృష్ణ కోరారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా పూర్వ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం తరఫున జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ వీఆర్వోల సమస్యలను పరిష్కరించాలని వివిధ శాఖలోకి వెళ్లిన పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులను మాతృశాఖలోకి తీసుకొని రెవెన్యూ శాఖను బలోపేతం చేయాలన్నారు. వివిధ శాఖలలో పనిచేయుచున్న పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులను వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కే శ్రీనివాస్ మరియు రాష్ట్ర జిల్లా నాయకులు దబ్బేట కృష్ణ,శ్రీరామ్ రమేష్, నరసింహారెడ్డి ,శ్రీనివాస్ ,శంకర్ ,రాకేష్ సత్తయ్య ,అజ్మత్ పాషా, బిక్షపతి, సత్యనారాయణ , జహంగీర్ అలీ ఉపేందర్, జ్యోతి నవనీత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 85వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**


ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 85వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగిరాము మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర ఉద్యమం, మౌలిక ఆర్థిక అభివృద్ధి అంశాలను ప్రతిపాదికన తీసుకొని ఒక మహత్తర కార్యరూపం దాల్చే సందర్భంలో సొంతంగా మిలిటరీ వ్యవస్థ నిర్వహించి దానికి ఆజాద్ హింద్ ఫౌజ్ అని నామకరణం చేసి పెద్ద ఎత్తున ప్రతి ఒక్క కుటుంబం నుండి రక్తాన్ని నాకు ఇవ్వండి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను అందిస్తానని చెప్పిన మహానుభావుడు నేతాజీ అన్నారు. ఉద్యమ పోరాటం ఉధృత్తిని చూసి నాటి బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశానికి స్వాతంత్రం ప్రతిపాదించిన అనంతరం ఆయన భారతదేశ ప్రజల సౌలభ్యం కోసం ఉద్యమాలు చేస్తున్న అనివార్య కారణాలవల్ల ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ స్థాపించి కార్యకలాపాలను విధివిధానాలను ప్రజల శ్రేయస్సు కొరకే ఉపయోగపడే విధంగా తీర్చిదిద్ది నేటికీ ఆయన భౌతికంగా లేకపోయినా ఆయన యొక్క ఆశయ సాధనాల కోసం పాటు పడాలన్నారు. నేతాజీ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకొని వెళుతూ ఎంతోమందికి ఆదర్శమైన రియల్ హీరో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఎఐఎఫ్బిని స్థాపించిన నాటి నుండి నేటి వరకు ఆయన ఆశయ సాధన కోసమే ముందుకు పోరాడిన ప్రతి ఒక్కరు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ని ఆదర్శంగా తీసుకొని నేటి యువతరం ముందుకి సాగాలని, అవినీతి రహిత సమాజం కోసం చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని యువతరానికి పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పార్టీ అనుబంధ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ఎండి.జలీల్, ఎస్.శ్రీనివాస్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు చెన్నబోయిన నర్సమ్మ, మండల కన్వీనర్. టింగికారి పద్మ, మంజుల, త్రివేణి, సైదమ్మ, నాగమణి, పార్టీ జిల్లా నాయకులు. శ్రీనివాసరావు, ఉదయ్ కుమార్, ఆదినారాయణ, యువజన విభాగం నాయకులు. కూరపాటి మహేష్, ప్రసాద్, కిషన్ లాల్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు. ఎండి.నసీర్, సమీర్, అక్రం పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# కరెంటుపై కోతలు




నమ్మి నానబోస్తే పుచ్చి బుర్రలయ్యాయని సామెత. ఏదో వెలగబెడతారని కాంగ్రెస్‌కు అధికారమిస్తే చీకట్ల పాల్జేశారని జనం నివ్వెరపోతున్నారు. కరెంటు కోతలతో రాష్ట్రం అతలాకుతలమవు తున్నది. కానీ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాత్రం కనురెప్ప పాటు కూడా కరెంటు పోవడం లేదని సెలవిస్తున్నారు. ఆయన మాటలు హాస్యాస్పదంగా ధ్వనిస్తున్నాయి. కరెంటు కోతలకు నిరసనగా ప్రజలు రోడ్డెక్కే పరిస్థితి వచ్చింది. పొలాలను ట్యాంకర్ల నీటితో తడుపుకొంటూ రైతులు నానా తంటాలు పడుతున్నారు. అధికారిక కార్యక్రమాల్లోనే కరెంటు పోయి అభాసుపాలవుతు న్నారు. పోలీసు భద్రతతో పాటుగా కరెంటు పోతే సత్వరమే చర్యలు తీసుకునేందుకు డిస్కం అధికారులను కూడా సంసిద్ధంగా ఉంచుతున్నారు. పరిస్థితి ఇలా ఉంటే ప్రభుత్వం ఉన్న మాట అంటే ఉలిక్కి పడుతున్నది. కోతలపై నిరసన తెలిపేవారి ఇండ్ల మీదకు విద్యుత్తు సిబ్బందిని పంపి ధర్నాలు చేయిస్తున్నది. సాధారణ ప్రజలు ఎదుర్కొంటున్న కరెంటు కష్టాలను సామాజిక మాధ్యమం ద్వారా వెలుగులోకి తెచ్చేందుకు ప్రయత్నించిన ఓ మహిళా జర్నలిస్టుపై కేసు పెట్టడం ప్రభుత్వ నిస్పృహకు పరాకాష్ఠ. తీగలపై తొండలు పడటం వల్ల కరెంటు పోతున్నదనే వాదన విస్మయం కలిగిస్తున్నది.సమస్యను పక్కదారి పట్టించేందుకు ప్రభుత్వం ఏదోరకంగా వివాదాలు సృష్టించాలని చూస్తున్నది. నిన్నటి పాలకులను వేధించే పనిలో తలమునకలుగా ఉన్నది.

నానా తంటాలు పడి పొరుగు రాష్ట్రం నుంచి కొనుగోలు చేసి 24 గంటలు నాణ్యమైన కరెంటు సరఫరా చేసిన బీఆర్ఎస్ సర్కారుపై దుమ్మెత్తి పోయాలని చూస్తున్నది. విచారణ కమిషన్ల పేరిట వేధించాలని ఎత్తులు వేస్తున్నది.

నీళ్లు, కరెంటు సరఫరా మెరుగుపర్చడం అనేవి కేసీఆర్ పాలనకు ముద్రలుగా మిగిలిపోయాయి. ఇవి ప్రజలకు ప్రత్యక్షంగా అనుభూతమైనవే. ఇప్పుడు మారిన పరిస్థితిలో ఆ ప్రజలే ఇబ్బందులు పడుతున్నారు. కానీ కాంగ్రెస్ సర్కారు మాత్రం నీళ్లు, కరెంటునే లక్ష్యంగా చేసుకొని ఇదివరకటి సర్కారును ఏదోరకంగా బదనాం చేయాలని చూడటం విచిత్రం. అందుకు నానా కుట్రలు పన్నుతున్నది. ప్రభుత్వాల స్థాయిలో కుదిరిన ఒప్పందాలపై, ప్రభుత్వరంగ సంస్థలకు ఇచ్చిన ఆర్డర్లపై అనుమానాలు రేకెత్తించాలని చూస్తున్నది. వితండ వాదాలతో వివాదాలు సృష్టించేందుకు అవస్థలు పడుతున్నది.కరెంటు సరఫరా విషయంలో ప్రభుత్వ వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. ప్రభుత్వం చెప్తున్నట్టుగా మిగులు కరెంటు ఉంటే కోతలు ఎందుకు తలెత్తుతున్నాయి? పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చినా సరఫరాకు ఇబ్బంది ఉండబోదని అంటున్నారు. ఇంకా ఒకడుగు ముందుకువేసి 24 గంటలు ఉచిత సరఫరా చేస్తామంటున్నారు. కొత్త విద్యుత్తు విధానం తెస్తామని బీరాలు పలుకుతున్నారు. ఏం చేస్తున్నావే కోడలా అంటే పారబోసి ఎత్తుకుంటున్నా అత్తా అన్నట్టుగా బీఆర్ఎస్ హయాంలో మెరుగుపడిన కరెంటు సరఫరాను ఆగం చేసినోళ్లే ఏదో ఊడబొడుస్తామన్నట్టు మాట్లాడటం వింత. ఆగమాగం చేసి అధికారంలోకి రావడం సరే. పరిపాలనా సామర్థ్యం దగ్గర కాంగ్రెస్ నేతల పస బయటపడుతున్నది. దీంతో వివాదాల మాటున తప్పించుకోవాలని చూస్తున్నారు. కానీ, ప్రజల ప్రత్యక్షానుభవానికి సంబంధించిన విషయాలను మసిపూసి మారేడు కాయ చేయాలనుకోవడం అత్యాశేనని కాంగ్రెస్ పాలకులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

## మొదట్నుంచీ మొత్తుకుంటూనే ఉన్నాం!

పాట్నా హైకోర్టు ఇచ్చిన రిజర్వేషన్ల తీర్పుపై సీఎం నితీశ్‌కుమార్ ఎందుకు మౌనంగా ఉన్నారో అర్థం కావడం లేదు. మోదీ కాళ్లపై పడైనా సరే రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్‌లో రిజర్వేషన్లను చేర్పించాలి.

# అనర్హులు కార్డులు ఉంటే వాపస్ చేయాలి

### అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

### మంత్రి పొంగులేటి స్పష్టీకరణ

**ఖమ్మం, అక్షిత ప్రతినిధి:**

అక్రమంగా, అర్హత లేకున్నా రేషన్ కార్డ్ కలిగివుంటే సరెండర్ చేయాలని రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. అనర్హులు కార్డుఉల పొందితే అర్హులకు ప్రయోజనాలు దెబ్బతింటాయని అన్నారు. అనర్హులైన వారు తప్పుకుంటే మంచిదన్నారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండలంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మా ప్రభుత్వం ధనుకులకి కాదు బీదవారి ప్రభుత్వమని, ప్రజలకి అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. ఎవరైనా అధికారులు ఎక్కువ చేస్తే నా పాలనలో ట్రాన్ఫర్లు ఉండవు డైరెక్ట్గా రిమూవ్ చేయడమేనని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజలకి ఎంత బాధ ఉంటే మీ మీద కంప్లైంట్ చేస్తారు అది అర్థం చేసుకోవాల్సిన బాధ్యత అధికారులదే అని ఆయన అన్నారు. ప్రజాసమస్యలు పట్టించుకోలేని వారిని ప్రభుత్వ ఉపేక్షించబోదని హెచ్చరించారు. అధికారులంతా సక్రమంగా పనిచేయాలని, కబ్జాకు గురైన వాటన్నిటిని బయటకు తీసి పేదోడికి అప్పజెప్పాలని ఆయన సూచించారు. ఇకనైనా ప్రతిపక్షాలు ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని పొంగులేటి తెలిపారు. మూడేళ్లలో అర్హులైన పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఎన్నికల వేళ ఇచ్చిన మాట ప్రకారం.. త్వరలోనే రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. రూ.31వేల కోట్లతో రైతుల రుణాలను మాఫీ చేయనున్నామని పొంగులేటి తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంతో ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని చెప్పారు.

# చిత్రపురి కాలనీలో వీధికుక్కల దాడి

## ప్రాణాలతో బయటపడ్డ మహిళ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

నగరంలో మరోమారు వీధికుక్కలు దాడికి దిగాయి. వీధి కుక్కల గుంపు నడుచుకుంటూ వెళ్తోన్న ఓ మహిళపై దాడికి దిగిన ఘటన స్థానికులను భయాందోళనకు గురి చేసింది. వాటి దాడి నుంచి ఆ మహిళ అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడింది. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిత్రపురి కాలనీలో ఈ ఘటన జరిగింది. చిత్రపురి కాలనీలో నడుచుకుంటూ వెళ్తోన్న మహిళపై వీధికుక్కలు దాడికి యత్నించాయి. చుట్టుముట్టిన వీధి శునకాల బారి నుంచి తప్పించుకునేందుకు ఆ మహిళ గట్టిగా కేకలు వేసింది. వాటి నుంచి తప్పించుకునే క్రమంలో కిందపడిపోయినా.. కుక్కలను అదిలించే ప్రయత్నం చేసింది. ఇంతలో ఓ ద్విచక్రవాహనదారుడు, కారు రావడంతో కుక్కలు అక్కడి నుంచి వెళ్లిపోయాయి. ఈ దృశ్యాలన్నీ సమీపంలోని సీసీ కెమెరాల్లో నిక్షిప్తమయ్యాయి. బాధిత మహిళ భర్త ఈ దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసి.. ఊర కుక్కలకు ఇంటి బయట అన్నం పెట్టొద్దని విజ్ఞప్తి చేశారు. 'ఇంటి ముందు కుక్కలకు అన్నం పెడితే నా భార్యకు ఎదురైన పరిస్థితే మీకు కూడా రావొచ్చు' అంటూ పోస్టు చేసిన వీడియో వైరల్‌గా మారింది.

# ఋణమాఫీ రైతు భరోసా తో రైతన్న కన్నీరు తుడుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు....

## - డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకి రెండు లక్షల రుణమాఫీ ని నిన్న క్యాబినెట్ లో ఆమోదం చేసిన సంధర్బంగా జనగామలో పట్టణ, మండల ముఖ్య నాయకులు ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాసరెడ్డి, డాక్టర్ రాజమౌళి,సర్వల నరసింగరావు,పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బనుక శివరాజ్ యాదవ్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కల్యాణి మల్లారెడ్డి, %్రాూజూ% చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి,మేడ శ్రీనివాస్, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి, జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, 16వ వార్డు కౌన్సిలర్,గాదేపాక రామచంద్రం, బోట్ల నర్సింగరావు,రవి, మోటె శ్రీను, మైనార్టీ నాయకులు అజారుద్దీన్,ఎంపీటీసీ మెరుగు బాల రాజు, దూడల సిద్దయ్య గౌడ్,మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కాముని జయ శ్రీనివాస్, జాయ మల్లేశం , దామెరా నాగరాజు,మోర్తల ప్రభాకర్,కోటా నాయక్, 11 వ వార్డు నాగరాజు,బృంగి భాస్కర్,సంజీవ్ రెడ్డి,విజయ్, బోరెల్లి సిద్దులు,గంధమల్ల కమలాకర్,పాముకుంట్ల మధు,పర్వతాలు, మధు, సోమయ్య,ముజ్జూ,చిరంజీవి,వెంకటేష్, నర్సింహా, మిద్దెపాక సిద్దులు, సాధం జంపన్న, ఆళ్ళ అనిత, వెమళ్ల పద్మ, చోళ్లేటి వనజా రెడ్డి,పిడుగు రమేష్, కుర్రేములా రవి, మల్లేశం,రఘు, బంద్రు శ్రీకాంత్, దామెర నవీన్, బంధ్రు నరేష్,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగిన తర్వాత ఏ లక్ష్యం కోసం తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామో, ఏ హక్కుల సాధన కోసం తెలంగాణ రాష్ట్రనికి ఉద్యమం నడిపించామో ఆ హక్కుల సాధనలో పది సంవత్సరాల ఫాసిష్ఠ ప్రభుత్వం తర్వాత మొట్టమొదటిసారి ప్రజల కోసం ప్రజాపాలన కొనసాగిస్తున్నటువంటి రైతు పక్షపాతి, రైతు సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు రేవంత్ రెడ్డి, నిన్న తెలంగాణలో ఉన్నటువంటి రైతన్న అప్పుల ఊబిలో కూరుకుపై వ్యవసాయం దండగా అనుకునే స్థితి నుంచి పండగలా చేసుకునే విధంగా వారి సమస్యలను వారి ఆర్థిక స్థితిగతులను అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి గారు ఏదైతే ఎన్నికల సమయంలో ఏకాకాలంలో 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని మాటిచ్చారు. ఆ మాట నిలబెట్టడం కోసం ప్రజాస్వామ్యంలో ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలి తప్ప రాజకీయాల కోసం కాదని నిన్న జరిగినటువంటి క్యాబినెట్ తీర్మానంలో ఏకాకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసి అన్న మాట తప్పకుండా రేవంత్ రెడ్డి గారు 2018 సంవత్సరం నుండి 2023 వరకు ఎవరైతే రుణాలు తీసుకొని ఆర్థిక ఊబిలో కూర్కుపోయినటువంటి రైతన్న సన్నకారు చిన్న కారు రైతన్నలను ఆదుకోవాలనే సంకల్పంతో అనేక రకమైన ఆర్థిక భారాలు ఉండి గత పది సంవత్సరాలుగా ఆర్థిక విధ్వంసం జరిగి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ప్రజాసంక్షేమాన్ని మరిచిన ప్రభుత్వాలకు బుద్ధి చెప్పే విధంగా ఈరోజు ఒక గొప్ప నిర్ణయం తీసుకొని ఇంకా వారిచ్చినటువంటి సమయం నెలరోజులు ఉన్నప్పటికి ముందుగానే ఈ నిర్ణయం తీసుకొని ఆ రైతుల కళ్ళలో ఆనందం చూడాలని రైతన్న కోసమే ఈ ప్రభుత్వము నిరంతరం శ్రమిస్తుందని వాళ్లకు మంచి ఫలితాలు సాధించే దిశలో ఎంత కష్టమైన ఎదుర్కొని ముందుకు సాగుతామని చెప్పి ఈ రోజు వారి పరిపాలన, రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ప్రకటించడం రాజకీయ నిర్ణయాలలో ఒక మైలురాయి అని ఈ సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారు ఒక ప్రకటనలో తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎన్నికల మ్యానిఫెస్ట్ లో పొందుపరిచినటువంటి అన్ని హామీలను కూడా ఇదే స్థాయిలో ప్రజలకు అందే విధంగా నిరంతరం కృషి చేస్తూ ఒకదాని వెనకాల ఒకటి నెరవేరుస్తామని అన్నారు. ఎలా ప్రజల హృదయాలలో సుస్థిరమైనటువంటి స్థానం సంపాదించుకునే దిశగా ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తూ ముందుకు పోతుందని ఈ సందర్భంగా అన్నారు కాబట్టి ప్రజలారా గమనించండి 10 సంవత్సరాల పాలనలో ప్రజలకు ప్రజాస్వామ్య వాదులకు అమరవీరుల కుటుంబాలకు పోరాటాలు చేసినటువంటి ప్రజానీకానికి అన్ని వర్గాల ప్రజలకు ప్రధానంగా రైతన్నకు చేసినటువంటి అన్యాయాన్ని గుర్తించి శనివారం రోజు కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వం పట్టం కట్టినటువంటి ప్రజల కోసం సంక్షేమం తప్ప వేరే యావా, వేరే ఆలోచన ప్రభుత్వానికి లేదు. కాంగ్రెస్ పార్టీని ఏ విధంగా అయితే ఇప్పుడు ఆశీర్వదించి ముందుకు నడిపించారో రానున్న కాలంలో కూడా ఇదే విధంగా ఆదరించాలని కోరారు...



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి పాలాభిషేకం

# కేంద్రం పన్నుల వాటా సవరించాలి

### కేంద్ర ప్రాయోజిత పథకాలపై పున:సమీక్షించాలి

### సర్ చార్జీలు, సెస్ లపై 10 శాతం మించి ఉండొద్దు

### వెనుబడిన జిల్లాలకు నిధుల కేటాయింపు పెంచాలి

### ఫర్టిలైజర్స్ పై జీఎస్టీ 18 నుంచి 5 శాతానికి తగ్గించాలి

### నిర్మలా సీతారమన్‌తో సమావేశంలో భట్టి విక్రమార్క ప్రతిపాదనలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి:**

విభజన చట్టంలో కేంద్రం నుంచి విడుదల కావాల్సిన రూ. 2200 కోట్లు ఇంకా విడుదల కాలేదని ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. .జీఎస్టీ సమావేశంలో పాల్గొన్న భట్టి రాష్ట్రాలకు పన్ను వెసులుబాటు ఇవ్వాలని కోరామన్నారు. మూలధనం వ్యయాన్ని పెంచి పథకాలు కొనసాగించాలన్నారు. ఆదాయ పంపిణీలో అసమానతలు పెరిగిపోతున్నాయన్నారు. కేంద్ర పన్నులతో రాష్ట్రాల ఆదాయం తగ్గిందని చెప్పారు. కొన్ని కేంద్ర ప్రాయోజిత పథకాలపై పున:సమీక్షించాలని కోరారు. సర్ చార్జీలు, సెస్ లపై 10 శాతం మించి ఉండొద్దన్నారు. స్కిల్ డెవల్ పమెంట్ సెటర్లను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరామని మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. వెనుబడిన జిల్లాలకు నిధుల కేటాయింపు పెంచాలన్నారు. తెలంగాణకు మరిన్ని నవోదయ పాఠశాలలు పెంచాలన్నారు. మూసీ డెవలప్ మెంట్ ప్రాజెక్టుకు కేంద్ర సహకారం కోరామన్నారు. ఫర్టిలైజర్స్ పై జీఎస్టీ 18 నుంచి 5 శాతానికి తగ్గించాలని కోరినట్లు చెప్పారు. రాష్ట్ర సమస్యలపై మరోసారి నిర్మలాసీతారామన్ ను కలుస్తామని వెల్లడించారు.

హైదరాబాద్ గ్లోబల్ సిటీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బొగ్గు వేలంపై బీఆర్ఎస్ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని .. వారి వల్లే బొగ్గు వేలం చట్టం వచ్చిందని చెప్పారు. బొగ్గు వేలం ఆపితే ఇల్లందు, సత్తుపల్లి



గనులు ఎందుకు పోయాయని ప్రశ్నించారు. సింగరేణికి నష్టం జరిగేలా తమ సొంత వారికీ గనులు వచ్చేలా బీఆర్ఎస్ అధిష్ఠానం వ్యవహరించిందని ధ్వజమెత్తారు. అంతర్గత వనరులు సమీకరించుకుని తాము రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన ప్రీ బి÷-జడెట్,జీఎస్టీ కౌన్సిల్ సమావేశం శనివారం ఢిల్లీలో జరిగింది. ఈ సమావేశం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ... కేంద్ర ప్రాయోజిత పథకాల్లో కొంత వెసులుబాటు కల్పించాలని కోరారు. ఆయా రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా నిధులు ఉపయోగించుకునే అవకాశం ఇవ్వాలన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. సమాజంలో అసమానతలు తగ్గించేందుకు సమ్మిళిత అభివృద్ధి చేయాలని కోరారు. సెస్, సర్ ఛార్జ్ పన్నులు పది శాతం మించకుండా చేయాలన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# ఆట



# బుమ్రా టీమిండియాకు దేవుడిచ్చిన వరం: అంబటి రాయుడు

**అక్షిత ప్రతినిధి :**

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా, మిస్టర్ 360 సూర్యకుమార్ యాదవ్‌లపై మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ప్రశంసల జల్లు కురిపించాడు. బుమ్రా టీమిండియాకు దేవుడిచ్చిన వరమని చెప్పిన రాయుడు.. సూర్యకుమార్ యాదవ్ తన బ్యాటింగ్‌తో క్రికెటర్లందరికి పాఠాలు చెబుతున్నాడని కొనియాడాడు. టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. వరుసగా 4 మ్యాచ్‌ల్లో విజయా సాధించింది. ఈ నాలుగు మ్యాచ్‌ల్లో బుమ్రా కీలక పాత్ర పోషించాడు. గ్రూప్ దశలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రెండింటిలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఐర్లాండ్‌తో మ్యాచ్‌లో రెండు వికెట్లు తీసిన బుమ్రా.. దాయాదీ పాకిస్థాన్‌తో జరిగిన హైఓల్టేజ్ మ్యాచ్‌లో 3 వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్స్ అందుకున్నాడు. అమెరికా జట్టుపై వికెట్లు తీయనప్పటికీ పొదుపుగా బౌలింగ్ చేశాడు. అఫ్గానిస్థాన్‌తో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో బుమ్రా నిప్పులు



చెరిగాడు. 3 వికెట్లు పడొట్టి టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇప్పటి వరకు 4 మ్యాచ్‌లు ఆడిన బుమ్రా మొత్తం 8 వికెట్లు తీసాడు. అఫ్గాన్‌తో మ్యాచ్‌లోనూ సూర్యకుమార్ యాదవ్ హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. టాపార్డర్ విఫలమైన వేళ కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. 'బుమ్రా ఎప్పటిలాగే అద్భుతంగా రాణిస్తున్నాడు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా రాణించే సత్తా అతనికి ఉంది. బుమ్రా వరల్డ్ క్లాస్ పేసర్. భారత జట్టుకు దేవుడు ఇచ్చిన బహుమతి. భారత జట్టులో బుమ్రా ఉండటం భారతీయుల అదృష్టం. సూర్యకుమార్ యాదవ్ కూడా అద్భుతంగా ఆడారు. బ్యాటర్లందరికీ తన బ్యాటింగ్‌తో పాఠాలు చెబుతున్నాడు. ముఖ్యంగా స్లో వికెట్‌పై ఎలా ఆడాలో చూపిస్తున్నాడు. అతను ఫుట్‌వర్క్‌ను బాగా ఉపయోగించుకుంటున్నాడు. వరల్డ్ క్లాస్ స్పిన్నర్లను క్రీజుకు రెండు మీటర్ల దూరం ఉండి ఆడుతున్నాడు.'అని అంబటి రాయుడు చెప్పుకొచ్చాడు. సూపర్-8లో శుభారంభం చేసిన టీమిండియా.. మరికాసేపట్లో బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌లో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధిస్తే టీమిండియా సెమీస్ బెర్త్ ఖరారు అవుతోంది. ఓడితే మాత్రం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటుంది.

# మేం ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగుతున్నాం

**అక్షిత ప్రతినిధి**

టీ20 ప్రపంచకప్ 2024లో భాగంగా భారత్‌తో జరుగుతున్న సూపర్-8 మ్యాచ్‌లో బంగ్లాదేశ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని బంగ్లాదేశ్ కెప్టెన్ నజ్ముల్ హొస్సెన్ షాంటో అన్నాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. భారత్‌ను తక్కువ స్కోర్‌కు కట్టడి చేసే ప్రయత్నం చేస్తాం. అదే మా ప్రణాళిక. ఇక్కడి పిచ్ కండిషన్స్ మాకు తెలుసు. గాలి కూడా ప్రభావం చూపనుంది. పిచ్ చూడటానికి బాగుంది. ఈ వికెట్‌పై 150-160 పరుగులు చేస్తే గెలవచ్చు. మేం తుది జట్టులో ఒకమార్పు చేశాం. టస్కిన్ అహ్మద్‌పై వేటు వేసాం.'అని నజ్ముల్ హొస్సేన్ షాంటో తెలిపాడు. మరోవైపు టాస్ గెలిచినా తాము బ్యాటింగ్ ఎంచుకునేవాళ్లమని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు.'మేం ముందుగా బ్యాటింగ్ చేయాలనుకున్నాం. పిచ్ చూడటానికి బాగుంది. సూర్యుడు వచ్చేదానిపైనే పిచ్ కండిషన్స్ ఆధారపడి ఉన్నాయి. ఎండ తగిలితే పిచ్ స్లోగా మారనుంది. వీలైనంత త్వరగా పిచ్ కండిషన్స్‌ను అర్థం చేసుకోవాల్సి ఉంది. మేం ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగుతున్నాం. విన్నింగ్ కాంబినేషన్‌నే కొనసాగించాలనుకుంటున్నాం. ఎక్కువగా ఆలోచించకుండా పరిస్థితులకు తగ్గట్లు ఆడటం చాలా ముఖ్యం.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

**తుది జట్లు:**

బంగ్లాదేశ్: టన్‌జిద్ హసన్, లిటన్ దాస్(కీపర్), నజ్ముల్ హొస్సేన్ షాంటో(కెప్టెన్), టౌహిద్ హృదయ్, షకీబ్ అల్ హసన్, మహ్మదుల్లా, జాకర్ అలీ, రిషద్ హొస్సెన్, మెహ్‌దీ హసన్, టంజిమ్ హసన్ షకీబ్, ముస్తాఫిజుర్ రెహ్మాన్

భారత్: రోహిత్ శర్మ(కెప్టెన్), విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్(కీపర్), సూర్యకుమార్ యాదవ్, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా

# నేను ప్రస్తుతం సంతోషంగా ఉన్నాను

## కోచ్ ఎంపికపై స్పందించిన గంభీర్

**అక్షిత ప్రతినిధి :**

టీం ఇండియా ప్రధాన కోచ్‌కు సంబంధించి కొనసాగుతున్న ప్రకంపనల మధ్య, గంభీర్ స్పందించారు. భారత క్రికెట్ జట్టు తదుపరి ప్రధాన కోచ్‌గా మారే ప్రశ్నపై గౌతమ్ గంభీర్ శుక్రవారం మాట్లాడుతూ.. తాను అంత దూరం చూడడం లేదని అన్నారు. 'ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్' కార్యక్రమానికి గంభీర్ హాజరయ్యారు. గంభీర్ ఈ వారం ప్రారంభంలో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ యొక్క క్రికెట్ సలహా కమిటీకి వర్చువల్ ఇంటర్వ్యూ ఇచ్చాడు. అతను తదుపరి ప్రధాన కోచ్ పోటీలో



ఉన్నారు. టీ20 ప్రపంచకప్ తర్వాత ప్రస్తుత ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ పదవీకాలం ముగియనుంది. గంభీర్ (42 సంవత్సరాలు) ఇటీవల కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు మెంటార్‌గా వ్యవహరించాడు. మూడవ ఇండియన్ ప్రీమియర్ లీగ్ టైటిల్‌ను గెలుచుకోవడంలో కీలకంగా వ్యవహరించాడు. గౌతం గంభీర్ టీమ్ ఇండియా హెడ్ కోచ్ అయ్యే అవకాశం గురించి అడిగినప్పుడు.. అతను ఈ విధంగా సమాధానమిచ్చాడు. "నేను అంత దూరం చూడను. మీరు నన్ను కష్టమైన ప్రశ్నలన్నీ అడుగుతున్నారు. ప్రస్తుతం సమాధానం చెప్పడం కష్టం. నేను చెప్పగలిగేది ఒక్కటే, నేను ప్రస్తుతం సంతోషంగా ఉన్నాను, ఇప్పుడే అద్భుతమైన ప్రయాణాన్ని ముగించాను. ఆనందిస్తున్నాను." అని పేర్కొన్నాడు.

# ఆర్థిక అసమానతలు తగ్గవు!

**రాయిటర్స్ పోల్‌లో 84 శాతం ఆర్థికవేత్తల అభిప్రాయమిదే**

**జీడీపీ వృద్ధి, స్టాక్‌మార్కెట్లతో ఒరగబోయేది ఏమీలేదు**

**వచ్చే ఐదేండ్ల మోదీ పాలనలో పేదల కష్టాలేమీ తీరవు**

**ఆర్థిక ప్రగతికి నిరుద్యోగం సమస్యగా మారిందన్న 90% మంది**

**హైదరాబాద్,**

రానున్న ఐదేండ్లలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టడమే తన లక్ష్యమని లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ ఊదరగొట్టారు. భారత్ మెరుగైన వృద్ధిరేటుతో దూసుకుపోతున్నదని కేంద్రప్రభుత్వ ఏజెన్సీలూ గతకొంతకాలంగా ప్రచారం చేస్తున్నాయి. గడిచిన ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక వృద్ధి 8 శాతం వరకు ఉన్నట్టు కేంద్రం ప్రకటించింది. అయితే, ఎవరెన్ని చెప్పినప్పటికీ, దేశంలో ఆర్థిక అసమానతలు మాత్రం తగ్గే సూచనలు కనిపించడం లేదని ఆర్థిక నిపుణులు, మేధావులు తేల్చిచెప్తున్నారు.

స్టాక్‌మార్కెట్ల సూచీలు, జీడీపీ వృద్ధిరేటును చూసి పేదలు, మధ్యతరగతి వర్గాలకు లాభం చేకూరుతుందని అనుకొంటే అది పొరపాటేనని చెబుతున్నారు. రానున్న ఐదేండ్ల మోదీ ప్రభుత్వ హయాంలో పేదలకు కొత్తగా ఒరగబోయేది ఏమీ ఉండబోదని స్పష్టం చేస్తున్నారు. 140 కోట్ల జనాభా ఉన్న దేశంలో.. ఇప్పటికీ 80 కోట్ల మందికి ఉచిత బియ్యం సరఫరా చేస్తున్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఈ మేరకు అంతర్జాతీయ పత్రిక 'రాయిటర్స్' సంస్థ మే 15-జూన్ 18 మధ్య నిర్వహించిన పోల్‌లో వెల్లడైంది. పోల్‌లో పాల్గొన్న మొత్తం 51 మంది ఆర్థికవేత్తల్లో .. ఏకంగా 43 మంది రానున్న ఐదేండ్లలో మోదీ హయాంలో దేశంలో ఆర్థిక అసమానతలు తగ్గే అవకాశమే లేదని, పేదల కష్టాలు తీరబోవని తేల్చిచెప్పడం గమనార్హం.

## మెజారిటీ తగ్గడానికి

## కారణం ఇదే

ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి మెజారిటీ సీట్లు రాకపోవడానికి కారణాలను కూడా ఆర్థికవేత్తలు విశ్లేషించారు. దేశంలో నెలకొన్న ఆర్థిక అసమానతలు, పెచ్చరిల్లిన నిరుద్యోగమే దీనికి కారణంగా వివరించారు. 2047లోగా భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మారుస్తానని ప్రధాని అంటున్నారని, అయితే, నైపుణ్యం కలిగిన మానవ వనరులను పెంచడం, నిరుద్యోగాన్ని రూపుమాపడం, సమ్మిళిత వృద్ధితోనే ఇది సాధ్యమౌతుందని ఆర్థిక నిపుణులు సూచించారు. దేశ ఆర్థిక ప్రగతికి నిరుద్యోగమే పెద్ద సమస్యగా మారిందని పోల్‌లో పాల్గొన్న 90 శాతం మంది అభిప్రాయపడ్డారు.

## ధనికులు మరింత సంపన్నులుగా..

ప్రస్తుత ప్రభుత్వం తీసుకొస్తున్న విధానపరమైన నిర్ణయాలతో మధ్యతరగతి వర్గాల నడ్డివిరుగుతున్నది. ఉచితాల కోసం పేదలు ప్రభుత్వంపై పూర్తిగా ఆధారపడే దుస్థితి దాపురించింది. అయితే, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, చేయూతతో ధనికులు మరింత సంపన్నులుగా మారుతున్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# బిజినెస్..

# బడ్జెట్‌లో రోబో ట్యాక్స్?

## ప్రతిపాదనను పరిశీలిస్తున్న కేంద్రం

**న్యూఢిల్లీ,**

రాబోయే బడ్జెట్‌లో కొత్తగా 'రోబో ట్యాక్స్'ను కేంద్ర ప్రభుత్వం తీసుకురానుందా? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ మేరకు ప్రతిపాదన వచ్చినట్టు తెలుస్తుండగా, దీన్ని అమల్లోకి తెచ్చే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను పూర్తిస్థాయి బడ్జెట్‌ను వచ్చే నెల కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతున్నారు. దీంతో వృద్ధిరేటు, ఉద్యోగ కల్పన, ఆర్థిక విధానాలు, పెట్టుబడులు, రుణ భారం, ఆహార ద్రవ్యోల్బణం వంటి ప్రధానాంశాలపై ఆయా రంగాల పెద్దలతో, ఆర్థిక నిపుణులతో మంత్రి సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే 'రోబో ట్యాక్స్' పరిశీలన తెరపైకి వచ్చింది.

## ఏమిటిది?

కృత్రిమ మేధస్సు (ఏఐ) ప్రభావంతో ఇటీవలికాలంలో ఉద్యోగాలు పెద్ద ఎత్తున పోతున్నాయి. బడా కార్పొరేట్ సంస్థలన్నీ మానవ శక్తికి బదులుగా రోబో ఆధారిత శక్తిపై దృష్టి సారిస్తున్న ఫలితమే ఇదంతా. దీంతో ఏఐ కారణంగా కొలువుల్ని కోల్పోయినవారిలో నైపుణ్యం పెంచేందుకు, అందుకయ్యే ఖర్చులకు నిధుల సమీకరణ కోసం ఓ ఆర్థికవేత్త నుంచి వచ్చినదే ఈ 'రోబో ట్యాక్స్' ప్రతిపాదన. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) పేపర్‌కు అనుగుణంగానే దీన్ని ఆర్థికవేత్తలు సూచిస్తున్నారు. ఏఐ రాకతో లాభాలున్నా.. భారీగా ఉద్యోగాలు పోతాయని, చాలామందికి ఇది బాధాకరమని ఐఎంఎఫ్ ఆందోళన వ్యక్తం చేస్తున్నది. అందుకే నైపుణ్యాభివృద్ధి, నిరుద్యోగ బీమా కవరేజీ, వేతన బీమాలతోపాటు ప్రస్తుత కార్పొరేట్ ట్యాక్స్ వ్యవస్థల్ని పునఃసమీక్షించాలని ఐఎంఎఫ్ ప్రపంచ దేశాలకు సలహా కూడా ఇచ్చింది. ఇక అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఏఐతో పెద్ద ముప్పే పొంచి ఉన్నదని ఐఎంఎఫ్ తొలి డిప్యూటీ ఎండీ గీతా గోపీనాథ్ కూడా హెచ్చరించినది తెలిసిందే.

## కలెక్టర్ కు శుభాకాంక్షల వెల్లువ



నల్గొండ, అక్షిత ప్రతినిధి :

నూతన జిల్లా కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సి. నారాయణరెడ్డికి జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం శుభాకాంక్షలు తెలిపింది. ఈ మేరకు తెలంగాణ గజిటెడ్ అధికారుల జిల్లా సంఘం అధ్యక్షులు ఎం డి ముజిబుద్దిన్ ,జనరల్ సెక్రటరీ ఎం.శ్రీనివాసులు ,ఉపాధ్యక్షులు మంగ్యా నాయక్ ,సందీప్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ అమరేందర్ గౌడ్, ఎండి హనీఫ్ ,తదితరులు జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే




యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :

రైతుల10 ఏళ్ల కల రైతురుణ మాఫీనీ కేవలం 6 నెలల లోపే పూర్థి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం స్థానిక వినాయక చౌరస్తా వద్ద పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా ఆయన రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డి కి ఉన్న అభిమానాన్ని రుజువయిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఎంపీపీ నిర్మల, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కులాలపై జరిగే రీసెర్చ్ స్కాలర్ షిప్‌లను పునరుద్దించాలి : డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ

వరంగల్, అక్షిత బ్యూరో:



హనుమకొండ జిల్లా (జూన్ 22) సర్క్యూట్ హౌస్ లోని ఆర్,బి అతిథి గృహం లో జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ ని కలిసిన జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఎస్సీ ఎస్టీ కులాలపై రీసెర్చ్ చేసే విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం స్కాలర్షిప్ నిలిపివేయడం దారుణంఅన్నారు . వారి కులాలపై రీసెర్చ్ జరిగితేనే పేద కులాల అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీస్కుంటుంది. యువతీ యువకులు డబ్బులులేక పై చదువులకు వెళ్లకుండా అర్హులు అనర్హులుగా ఉంటున్నారు. స్కాలర్షిప్ల పిహెచ్డి స్కాలర్షిప్లు కేంద్ర ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాల నుంచి నిలిపి వేసిందని పీహెచ్డీ చదివే యువతీ యువకులకు స్కాలర్షిప్ల పునరుద్దించేలా చర్యలు తీసుకోవాలి ఎస్సీ ఎస్టీ యువతి యువకులు మంచి చదువులలో బంగారు భవిష్యత్తు ఇవ్వాలని వారిని మంచి స్థాయిలో నిలబెట్టే దిశగా చర్యలు తీసుకొని స్కాలర్షిప్లు వచ్చే విధంగా చేసి వాళ్ళ చదువులకు సహకరించాలని వారిని ఉన్నత స్థాయిలో నిలబెట్టే దిశగా జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ నీ రామకృష్ణ కోరారు. సానుకూలంగా స్పందించిన జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ రేపు ప్రధానమంత్రి మోడీ తో మీటింగ్ ఉందన్నారు వారితో మాట్లాడి తప్పకుండా ఇది అమలు చేసే విధంగా చేస్తామని హుస్సేన్ చెప్పడం చాలా ఆనందంగా ఉందని రామకృష్ణ తెలియజేశారు.

## కాంగ్రెస్ తోనే రైతు సంక్షేమం

### జడ్పి సమావేశంలో ఎమ్మెల్యే బత్తుల

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

రైతుల, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. శనివారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లా ప్రజా పరిషత్ సమావేశంలో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక రాబోయే ఆగష్టు 15న రైతు ఋణ మాఫీ చేయబోతోంది కావున అధికారులు ప్రతిఒక్క రైతుకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎందుకు అంటే కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం అనే విధంగా పనిచేయాలన్నారు. గత పంటలు నీటి కొరత వలన రైతులు తీవ్ర నష్టపోయారన్నారు. రానున్న రోజుల్లో వర్షాలు కూడా బాగా పడితే నీటి కొరత కూడా తీరబోతుందన్నారు. కానీ వర్షాకాలంలో ముఖ్యంగా రైతులకు కరెంటు కోత లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా మనం తీసుకోవాలన్నారు. వ్యవసాయానికి ప్రభుత్వం పెద్ద పీట వేయాలి అంటే అధికారులు కూడా అంతే కృషి చేయాలని అన్నారు.



# బహదూర్ పల్లి ప్రభుత్వ భూమిలో కబ్జాలకు ప్రయత్నం...

**నాలుగు రోజులుగా తిష్ట వేసి కబ్జాలకు ప్రయత్నిస్తున్న కబ్జారాయిలు...**

**కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడాలని స్థానికులు...**

**కబ్జాకు ప్రయత్నిస్తున్న కిరాయి గుండాల ముఠా పై రెవెన్యూ అధికారులు కేసులు నమోదు చేయాలని స్థానికులు ఆరోపణ..**

మేడ్చల్, అక్షిత బ్యూరో :





దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలో ప్రభుత్వ స్థలాలు ఖాళీగా కనిపిస్తే కబ్జాలకు తెగబడుతున్న కొంతమంది కిరాయి గుండాలు రౌడీ ముక్కలు హల్చల్ చేస్తూ తిష్ట వేసి కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిలోకి దర్జాగా కబ్జాలకు ప్రయత్నం చేస్తున్నారు.బహదూర్ పల్లి సర్వే నంబర్ 131 లో ఉన్న ప్రభుత్వ భూమిలో కబ్జా రాయులు ప్రికాస్ వాళ్లు అక్కడ దింపి ప్రభుత్వ భూమిలో కుర్చీలు టేబులు వేసుకొని అజ్మాయిస్ చలా ఇస్తున్నారు. అడిగే వారు లేకపోవడంతో కబ్జారాయులు ఆడింది ఆట పాడింది పాటగా సాగుతుంది. ప్రభుత్వ స్థలంలో దుండిగల్ మండల రెవెన్యూ అధికారులు ఒకవైపు ప్రభుత్వ సూచిక బోర్డు ఏర్పాటు చేసిన పట్టించుకోకుండా కబ్జారాయాల్లో భూమిలో పాగ వేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అధికార పార్టీ నాయకుల అండదండల తోటే ఈ కబ్జాకు శ్రీకారం చుడుతున్నారని వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి బహదూర్ పల్లి లో కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.దుండిగల్ మండలం తహసీల్దార్. సయ్యద్ అబ్దుల్ మతిన్ ను మీడియా వివరణ : కోరగా బహదూర్ పల్లి 131 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుందని తమ దృష్టికి సైతం ఈ విషయం వచ్చిందని ప్రభుత్వ భూమిలో కబ్జాకు యత్నిస్తున్న వారిపై దుండిగల్ పోలీసులకు సమాచారం చేరవేశామన్నారు. కిరాయి గుండాలను వెంటనే బైండోవర్ చేయాలని బహదూర్ పల్లి సెక్టార్ ఎస్ఐ కి తెలిపినట్లు దుందుగల్ ఎమ్మార్వో మతిన్ తెలిపారు. ప్రేక్షక పాత్ర పోషిస్తున్న దుండగల్ పోలీసులు బహదూర్ పల్లి లో ప్రభుత్వ భూమి కబ్జా చేస్తున్నారని డయల్ 100 ద్వారా స్థానికులు దుండిగల్ పోలీసులకు సమాచారం అందిస్తే ఎటువంటి చర్యలు లేవని స్థానికులు తెలిపారు. ఈ విషయమై దుండిగల్ సీఐ శంకరయ్యను వివరణబీ కోరగా రెవెన్యూ అధికారులు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని తమకు లిఖితపూర్వకంగా ఎటువంటి ఫిర్యాదు.రాలేదన్నారు.

# గ్రామాలలో వ్యవసాయ శాఖ అధికారుల పర్యటన...రైతులకు పలు సూచనలు

రాయపర్తి అక్షిత ప్రతినిధి





మండలం లోని రాయపర్తి, జేతురాం తండ, మురిపిరాల, రాగన్నగూడెం గ్రామాలలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు వరి, ప్రత్తి పంటలో ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులకు వివరించారు. వరి నారు మడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వరి సాగు చేసే రైతులు పచ్చి రొట్ట పైరుగా పెసర, జీలుగ మొదలగు పచ్చి రొట్ట పైర్లను తప్పనిసరిగా వేసుకొని పూత దశలో సూపర్ వేసుకొని నేలలో కలియ దున్నాలని,ప్రస్తుతం వరిలో దీర్గ కాలిక వరి రకాలకు నారు పోసుకునే సమయం అయిపోయిందని ఇంకా నార్లు పోయని రైతులు ప్రస్తత పరిస్థితులలో మధ్య కాలిక రకాలను సాగు చేసుకొనే రైతులు జగిత్యాల వరి -2,3, వరంగల్ సన్నాలు, వరంగల్ సాంబ, జగిత్యాల మశూరి రకాలను సాగు చేసుకోవాలని స్వల్ప కాలిక రకాలను సాగు చేసుకొనే రైతులు-వరంగల్-1119, వరంగల్-962, ఆర్ఎన్ఆర్-15048, కే ఎం ఎం-1638, కేఎన్ఎమ్-733 సన్న రకాలను మరియు జేజిఎల్-24423,1010వంటి దొడ్డు రకాలను సాగు చేసుకోవాలని వరి నాటు వేసే వారం రోజుల ముందు నారు మడిలో కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను ఒక గుంట నారు మడికి 400 గ్రా. ల చొప్పున వేసినచో వరి నారు పెట్టిన తర్వాత గొట్టం రోగం మరియు కాండం తొలిచే పురుగు రాకుండా అరికట్టవచ్చునని వరి నారు మడిలో ఆకులు పసుపు మరియు ఎరుపు రంగు కనిపించిన చోట ఎకరాకు సరిపడ నారు మడిలో కార్బండిజంం మాంకోజెబ్ ( సాఫ్)2.5 గ్రాములు ఒక కిలో యూరియాకు చొప్పున కలుపుకొని వేసుకోవాలలని. వరి నారు మడిలో లీటరు నీటికి 10 గ్రా. 19:19 :19 కలిపి పిచికారి చేయాలని నారు పోసిన రైతులు నారు పండు బారి పేలవంగా కనిపించిన చోట ఎకరాకు సరిపడ నారు మడిలో 1.5 నుండి 2 కిలోల యూరియా వేసుకోవాలి. అలాగే జింక్ 1 గ్రా. లేదా జింక్ సల్ఫేట్ 2 గ్రా. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. కొంత మంది రైతులు పొడి దుక్కిలో పత్తి విత్తనాలు విత్తుకోవడం జరిగిందని చాలి చాలని వర్షపు నీరుతో మొలిచిన మొక్కలకు వేరుకుళ్ళు సోకి మొక్కలు తలలు వాల్చి, ఆకులు రంగు కోల్పోయి, తీవ్రతను బట్టి మొక్కలు ఏండి పోవును. కావున మొక్కలన్నింటికి కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3. గ్రా. ప్రతి లీటరు నీటికి కలిపి మొక్క వేరు భాగం తడిసే విధముగా పిచికారి చేయాలని బెట్ట పరిస్థితులలో తామర పురుగు బాగా ఉధృతమయ్యే అవకాశమున్నందున 5శాతము వేప కషాయం లేదా వేప నూనే 5 మి. లీ. ప్రతి లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సరిపడు వర్షం లేదా తగినంత తేమ లేనప్పుడు మొలక శాతం తగ్గిన యెడల వర్షం పడిన వెంటనే ఖాళీ ఉన్నచోట (గ్యాప్ ఫిల్లింగ్) విత్తనాలను విత్తుకోవాలని భాస్వరం ఎరువులైన ఒక బస్తా డి ఎ పి లేదా మూడు బస్తాలు సూపర్ ఫాస్ఫేట్ ఎకరాకు విత్తిన 20 రోజుల లోపు పదనులో వేసుకోవాలని ఆ తర్వాత కాంప్లెక్స్ ఎరువులను పై పాటుగా వేయకూడదని 20, 40 ,60,80 రోజులకి 4దఫాలుగా యూరియా 25-30 కిలోలు ం పోటాష్ 10 -15 కిలోలు కలిపి వేసుకోవాలని ప్రత్తిలో కలుపు నివారణకు క్విజలోఫాఫ్ ఇథైల్ (టర్గా సూపర్) 400 మి.లీ ం పైరితియెబాక్ సోడియం(హిట్ వీడ్) 250 మి.లీ లేదా ప్రొప క్విజఫాఫ్(ఎజిల్)ం పైరితియెబాక్ సోడియం(హిట్ వీడ్) 250 మి.లీ కలిపి ఒక ఎకరా విస్తీర్ణములో పిచికారి చేయాలని ప్రత్తిలో రసం పీల్చే పురుగు నివారణకు పచ్చదోమ, పెను,పై ముడత మొదలగు రసం పీల్చే పురుగు నివారణ కోసం కాండానికి పూత పూసే పద్దతిని చేపట్టాలని ఈ పద్దతిలో మోనోక్రొటోఫాస్, నీరు 1:4 నిష్పత్తిలో మొదట 30 రోజుల వ్యవధిలో ఒకసారి తర్వాత 45 రోజులలో చేపట్టాలని
తిరిగి 60 రోజుల వ్యవధిలో ఫ్లోనికమిడ్, నీరు 1:20 నిష్పత్తిలో కలిపి కాండానికి పూత పూసే పద్దతిని చేపట్టాలని ఈ పద్ధతి వలన ఖర్చు తగ్గును మరియు మేలు చేసే మిత్ర పురుగులు రక్షించబడి పంటను పురుగుల బారినుండి రక్షించగలవని వారు సూచించారు. రైతులందరూ పైన తెలిపిన సలహాలు, సూచనలు పాటించి అధిక దిగుబడి పొందగలరని కోరారు. అంతకుముందు రాయపర్తి మండల కేంద్రంలో విపత్తుల నిర్వహణపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్శనకు శ్రీమతి డి.ఉష, జిల్లా వ్యవసాయ అధికారి, వరంగల్, సురేష్ , వ్యవసాయ సహాయ సంచాలకులు, వర్ధన్నపేట డివిజన్, శ్రీ.పి. సారంగం, కన్సల్ టెంట్ జాతీయ ఆహార భద్రత మిషన్, ఉమ్మడి వరంగల్ జిల్లా, వీరభద్రం మండల వ్యవసాయ అధికారి, రాయపర్తి , రాయపర్తి మండల వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

## రెండు ఏళ్ళు గడిచిన చెరువుపై పూర్తి వివరాలు ఇవ్వని అధికారి..!

### రేపు కలెక్టర్ కు పిర్యాదు చేయనున్న పట్నం ప్రజలు

### పట్నం ప్రజల దాహం తీరుస్తున్న బొంతపల్లి కుంట చెరువు ఎక్కడ..




ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి:

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో బొంతపల్లి చెరువును శనివారం రెవన్యు,సర్వే అధికారులు పరిశీలించి సర్వే చేశారు. అక్రమంగా ఏప్.టీ. ఏల్. లో నిర్మించిన ప్రహరీ గోడను వెంటనే కూల్చివేయాలని అధికారులు ఆదేశాలు ఇచ్చారు...వివరాలలోకి వేలితే... పూర్వంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని ఇబ్రహీంపట్నం,ఖానాపూర్, సీతారాం పెట్,శేరిగూడ,మల్ శేట్ గూడ గ్రామాలకు భూగర్భజలలు పెరగడం కోసం 20ఎకరాల చెరువును ఏర్పాటు చేసారు. కానీ ఇప్పుడు ఈ బొంతపల్లి కుంట మాత్రం అక్రమ కట్టడలకు అడ్డాగా మారింది.ఈ బొంతపల్లి చెరువుపై 2020లో ఇరిగేషన్ అధికారులకు స్థానిక ప్రజలు పిర్యాదు చేసారు. కానీ అప్పటి నుంచి (రెండు సంవత్సరాల నుండి)2024వరకు అధికారులు సర్వే చేశారు. ఇప్పటి వరకు 20ఎకరాల బొంతపల్లి చెరువు పూర్తి ఆధారాలతో ఏప్. టీఏల్ హద్దురాళ్లను చూపడం లేదు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నంలోని మంచాల రోడ్డులో స్థానిక ప్రజల తాగునీటి అవసరాల కోసం పూర్వకాలంలో ఏర్పాటు చేసిన గొలుసు కట్టు బొంతపల్లి కుంట చెరువు.20ఎకరాలలో ఉన్న ఈ బొంతపల్లి కుంట కూచించుకుపోయి చిన్నపాటి కాలువల మారింది.ఎవరి ఇష్టానుసారంగా వాళు ఈ బొంతపల్లి కుంట, కాలువలను ఆక్రమించుకొని చదును చేసి గృహ నిర్మణలు నిర్మించారు.అడిగే వారు, అడ్డుకునేవారు అంతకన్న లేకపోవడంతో ఇష్టానుసారంగా కుంటలను ఆక్రమిస్తున్నారు. చెరువులు, కుంటల పక్కన ఉన్న రైతులు తమ భూములను ఆనుకుని ఉన్న గొలుసుకట్టు చెరువులు, కుంటలను వారి భూముల్లో కలుపుకుని సాగు చేస్తున్నారు. దీనివల్ల కుంటల, చెరువుల విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోతుంది. దీనివల్ల వర్షాకాలంలో చెరువులు, కుంటలలో నీళ్లు నిలువని పరిస్థితి ఏర్పడుతుంది. తద్వారా ఇబ్రహీంపట్నం మున్సిపల్ లో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. కుంటలు, చెరువులలో నీళ్లు ఉన్నప్పుడు భూగర్భ జలాలు సమృద్ధిగా ఉంటాయి.కానీ కుంటలు, చెరువులు ఆక్రమణకు గురై చదును చేసి సాగు చేయడంతో విస్తీర్ణం తగ్గి నీరు నిల్వ సామార్థ్యం తగ్గుతుంది. దీంతో భూగర్భ జలాలు అడుగంటే పరిస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణకు గురవుతున్న గొలుసు కట్టు చెరువులు, కుంటలను కాపాడాలని రైతులు స్థానిక ప్రజలు కోరుతున్నారు. వెంటనే చెరువు భూములకు హద్దులను నిర్ణయించి ఆక్రమణకు గురికాకుండా చేయాలని ఇబ్రహీంపట్నం మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# కల్కి ప్రమోషన్స్ జోరు

## తాజాగా కైరా పాత్ర విడుదల

'కల్కి 2898 ఏడీ' విడుదల సమయం సమీపిస్తుండడంతో చిత్రబృందం ప్రచారాన్ని వేగవంతం చేసింది. ఓవైపు వేడుకలు నిర్వహిస్తూ మరోవైపు.. సినిమాలో కీలక పాత్రలు పోషించిన వారి లుక్స్‌ను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటోంది. ఈ క్రమంలోనే 'ది లక్కీ రెబల్' అంటూ కైరా క్యారెక్టర్ ప్లే చేసిన నటిని గురువారం సాయంత్రం ప్రత్యేకంగా పరిచయం చేసింది. దీంతో, ఆమె గురించి తెలుసుకునేందుకు చాలామంది నెట్టింట తెగ వెతికేస్తున్నారు. ఈ మలయాళ నటి 'కల్కి'లోని ఓ పాత్రకు ఎంపికైనట్టు చాలా తక్కువమందికి తెలుసు. తాజా పోస్టర్‌తో ఆమె పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆమె.. అన్నా బెన్. కొచ్చికి చెందిన బెన్ అక్కడే 'ఫ్యాషన్ అండ్ అపెరల్ డిజైనింగ్'లో పట్టా పొందారు. తన తండ్రి స్క్రీన్ రైటర్ బెన్నీ పి. నాయరాంబలం. మలయాళంతోపాటు తమిళ్ చిత్ర పరిశ్రమలో పనిచేశారాయన. సినీ నేపథ్య కుటుంబం కావడంతో అన్నాకు బాల్యంలోనే నటనపై ఆసక్తి కలిగింది. చదువు పూర్తయిన అనంతరం.. మలయాళ సినిమా 'కుంబలంగి నైట్స్' (2019)తో తెరంగేట్రం చేశారు. ఉత్తమ పరిచయ నటిగా 'సైమా', 'కేరళ స్టేట్ ఫిల్మ్ అవార్డ్స్' సహా పలు పురస్కారాలు అందుకున్నారు. కమర్షియల్‌గానూ ఆ చిత్రం మంచి విజయాన్ని సాధించింది. చేసింది తక్కువ సినిమాలే అయినా అన్నింటిలోనూ తనదైన ముద్ర వేసుకొంది. ప్రతీ సినిమాకి ఏదో ఒక అవార్డు సొంతం చేసుకోవడం ఆమెకు



అలవాటుగా మారింది. ఈ బ్యూటీ నటించిన 'కొట్టుక్కాళి' చిత్రం 74వ బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శితమవడం విశేషం. ఆమె నటించిన తొలి తమిళ్ సినిమా ఇదే. ఇప్పుడు 'కల్కి'తో తెలుగు ఆడియన్స్‌ను నేరుగా పలకరించనున్నారు. 'దర్శకుడు నాగ్ అశ్విన్ 'కల్కి' గురించి చెప్పగానే ఎంతో ఆనందించా. ఇప్పటివరకూ నేను సైన్స్ ఫిక్షన్ సినిమా చేయలేదు. ఆ డ్రీమ్ 'కల్కి'తో నెరవేరింది. ప్రభాస్ , అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ వంటి ప్రతిభావంతులతో కలిసి నటించడం ఎప్పటికీ మర్చిపోలేని జ్ఞాపకం. ఇందులో నేను పోషించిన పాత్ర చిన్నదే అయినా ప్రేక్షకులపై మంచి ప్రభావం చూపుతుందని ఓ ఇంటర్వ్యూలో ఆశాభావం వ్యక్తంచేశారు.

# అమితాబ్ గొప్ప వ్యక్తిత్వం ఉన్న నటుడు: అశ్వినీదత్

బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్‌ను మించినవారు లేదంటూ ప్రముఖ నిర్మాత అశ్వనీదత్ (ఒబలిజీనితి ఆజీబిబ) ఆయనపై ప్రశంసలు కురిపించారు. 'కల్కి' ఈవెంట్‌లో ఆ అగ్ర నటుడు చేసిన పనికి తాను ఆశ్చర్యపోయానన్నారు. ప్రభాస్ హీరోగా తెరకెక్కిన 'కల్కి 2898 ఏడీ' ప్రీ రిలీజ్ ఈవెంట్ ముంబయిలో ఇటీవల జరిగిన సంగతి తెలిసిందే. ఆ వేదికపై అమితాబ్ మాట్లాడుతూ.. ఇలాంటి వినయపూర్వకమైన వ్యక్తిని తన కెరీర్‌లో ఎన్నడూ చూడలేదంటూ అశ్వనీదత్‌ను కొనియాడారు. నిర్మాతగా 50 ఏళ్లుగా రాణిస్తున్నారంటూ బాలీవుడ్ మీడియాకు గొప్పగా చెప్పారు. అనంతరం అమితాబ్.. అశ్వనీదత్ పాదాలు తాకి ఆశీస్సులు తీసుకునే ప్రయత్నం చేశారు. దీనిపై స్పందించిన ప్రొడ్యూసర్ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'కల్కి' వేడుకలో ఎన్నడూ ఊహించనిది జరిగింది. అమితాబ్ చేసిన దానికి నేను ఆశ్చర్యపోయా.





# డాన్-3లో రణ్‌వీర్‌తో జతకట్టిన కియారా

గతేడాది 'సత్యప్రేమ్ కీ కథా' సినిమాతోనే సరిపెట్టుకున్న బాలీవుడ్ కథానాయిక కియారా అద్వాణీ.. ఈ ఏడాది ఆ లోటును తీర్చడానికి వరుస సినిమాలతో రావడానికి ముస్తాబవుతోంది. త్వరలో 'గేమ్ ఛేంజర్'తో ప్రేక్షకులను పలకరించనున్న ఈ భామ.. రణ్‌వీర్ సింగ్‌తో 'డాన్ 3' కోసం జతకట్టిన సంగతి తెలిసిందే. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో ఫర్హాన్ అక్తర్ తెరకెక్కిస్తున్న చిత్రమిది. తాజాగా ఈ సినిమా చిత్రీకరణను వచ్చే ఏడాదిలో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు దర్శకుడు. పరిశ్రమకు పరిచయమవుతున్న ఈ నయా డాన్ పాత్రను మునుపెన్నడూ చూడని విధంగా తీర్చిదిద్దుతున్నారట. మొదటి షెడ్యూల్‌లో భాగంగా ఈ సినిమాకే కీలకమైన యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నట్లు సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం 'సింగమ్ అగైన్' చిత్రీకరణలో బిజీగా ఉన్నారు రణ్‌వీర్‌సింగ్.



# శృతికి చిర్రెత్తించిన నెటిజన్ ప్రశ్న

ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నపై నటి శ్రుతి హాసన్ అసహనం వ్యక్తంచేశారు. 'మాలా ఉండేందుకు ప్రయత్నించకండి' అంటూ సదరు వ్యక్తికి సూచించారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే శ్రుతి తన సినిమాల విశేషాలతోపాటు అప్పుడప్పుడు అభిమానులు, నెటిజన్లతో ముచ్చటిస్తుంటారనే సంగతి తెలిసిందే. 'సౌత్ ఇండియన్ యాసలో ఏదైనా చెప్పండి' అంటూ సదరు నెటిజన్ కోరగా ఆమె స్పందించారు.ఓకే.. ఇలాంటి వివక్షలే వద్దు. మీరు మమ్మల్ని చూసి ఇడ్లీ, సాంబార్ అని అనడం సరైంది కాదు. మీరు మమ్మల్ని అనుకరించలేరు. మాలాగా ఉండేందుకు ప్రయత్నించొద్దని అన్నారు. బాలీవుడ్ నటులు.. దక్షిణాది నటులను చిన్నచూపు చూస్తుంటారని, దాన్ని దృష్టిలోపెట్టుకుని ఆమె ఇలా సమాధానం ఇచ్చారేమోనని పలువురు అభిమానులు అభిప్రాయం వ్యక్తంచేశారు. పలు సినీ వెబ్‌సైట్స్ సైతం ఈ కోణంలోనే కథనాలు రాశాయి. కొన్ని నెలల క్రితం జరిగిన ఓ పెళ్లి వేడుకలో బాలీవుడ్ హీరో ఒకరు.. దక్షిణాది హీరోను చులకనగా చూడడమే శ్రుతి అసహనానికి కారణమై ఉండొచ్చని పేర్కొన్నాయి.



## ఈనెల 28న కూచిపూడి లో మహా సుదర్శన నారసింహ యాగం

ఆలయ ధర్మకర్త కందికొండ

సాయిబాబు



కోదాడ అక్షిత ప్రతినిధి

కోదాడ మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో నిర్మిస్తున్న ఆంజనేయస్వామి, రామాలయం, లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ఈనెల 28వ తారీఖున యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ లక్ష్మీనరసింహచార్యుల చే ఉదయం 8 గంటల నుండి మహా సుదర్శన నారసింహ యాగం వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు హనుమాన్ పాద సేవకులు, ఆలయ నిర్వాహకులు కందికొండ. సాయిబాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహా సుదర్శన నారసింహ యాగాన్ని కనులారా తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## డ్రైవర్ తిరుపతి మృతి పట్ల ఆలయ ఈవో ఆర్థిక సహాయం



చేర్యాల (కొమురవెల్లి) జూన్ 22 అక్షిత ప్రతినిధి:

సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో గత 20 సంవత్సరాల నుండి డ్రైవర్ విధులు నిర్వహిస్తున్న శ్రీపతి తిరుపతి గౌడ్ వరంగల్ జిల్లా మొగులపల్లి గ్రామానికి చెందిన తిరుపతి శుక్రవారం రాత్రి గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందగా, శనివారం ఆలయ ఈవో బాలాజీ మృతుని కుటుంబాన్ని పరామర్శించి, దహన ఖర్చుల నిమిత్తం 20000/- రూపాయలను ఆ కుటుంబానికి అందజేయడం జరిగింది. అలాగే దేవాదాయ శాఖ ద్వారా వచ్చే బెనిఫిట్స్ అన్ని త్వరగా వచ్చే ఏర్పాటు చేస్తానని తెలిపారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, జూనియర్ అసిస్టెంట్ సందీప్, ప్లంబర్ విజయ్ కుమార్, జనరేటర్ ఆపరేటర్ కనకయ్య, కంప్యూటర్ ఆపరేటం ఉన్నారు.

## స్వర్ణగిరి క్షేత్రంలో అంగరంగ వైభవంగా భూ వరహాస్వామి కళ్యాణం

యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :



యాదాద్రి తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ స్వర్ణగిరి క్షేత్రంలో వరాహ స్వామి జయంతిని పురస్కరించుకొని శనివారం ఉదయం భూ వరాహ స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రావణ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో 108 కళాశాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం భూ వరాహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ఆలయ ధర్మకర్త మానేపల్లి రామారావు, చైర్మన్లు మానేపల్లి గోపికృష్ణ, మురళీకృష్ణ దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

# బెదిరిస్తున్న విద్యార్థి సంఘాలు...ట్రస్మా నేతలు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :



ప్రభుత్వ గుర్తింపుతో ప్రభుత్వ నిబంధన లోబడి మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేటు విద్యాసంస్థలను నిర్వహిస్తున్నామని, అయిన కొంతమంది వేధిస్తున్నారని చర్యలు తీసుకోవాలని తెలంగాణ రికగ్నైజ్ డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులు రవీందర్రెడ్డి, శ్రీ రామకవచం నాగరాజు, శ్రీనివాస్ చారి, అహ్మద్, ఓరుగంటి శ్యాంసుందర్, ఎ.నర్సిరెడ్డి, మహమూద్ ఖాన్, సాయి శ్రీనివాస్, వరప్రసాద్, జయరాజ్ లు పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు శనివారం పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై మిర్యాలగూడ ఆర్డీఓ జి.శ్రీనివాసరావుకు, డిఎస్పి కె.శేఖర్ రాజు మండల విద్యాధికారి మాలోతు బాలాజీ నాయక్ లకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో సుమారు 80 పాఠశాలలు 20వేల మంది విద్యార్థులకు విద్యా బోధన చేస్తూ ఐదువేల మంది ఉపాధ్యాయులకు బోధనేతర సిబ్బందికి జీవనోపాధి కల్పిస్తున్నామన్నారు. యాజమాన్యాలకు ఉద్యోగాలు లేక మేము బ్రతుకుతూ మరో కొంతమందిని జీవనోపాధి కల్పిస్తున్నామని తెలిపారు. కుల సంఘాలు, కొన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన కొన్ని విద్యార్థి సంఘాలు మా విద్యాసంస్థలకు నేరుగా వచ్చి అనుమతి లేకుండా మా యాజమాన్యాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను అనుకూలంగా ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 1/1994 ప్రకారం 10 సంవత్సరాల వరకు రెన్యువల్ గుర్తింపు పొంది ఉన్నామన్నారు. అనుమతి సమయంలో పాఠశాలకు సంబంధించిన అన్ని నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు ప్రభుత్వానికి సమర్పించామని వారు పేర్కొన్నారు. గుర్తింపు పొందిన పాఠశాలలుగా ఆర్టిఐ చట్టం ప్రకారం పాఠశాలల సమాచారాన్ని ఎవరికి ఇవ్వరాదని కోర్టు నుండి ఆర్డర్ ఉన్నదని, ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం పొందనందున సమాచార హక్కు చట్టం వర్తించదని వారు పేర్కొన్నారు. ఫీజులు గవర్నింగ్ బాడీ తీర్మానం ప్రకారం తల్లిదండ్రులకు అనుకూలంగా ఫీజులు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నుండి ఒకటి నుంచి ఐదో తరగతి వరకు పాఠ్యపుస్తకాలు సక్రమంగా సరఫరా చేయలేకపోవడం వల్ల సొంతంగా ముద్రించినవి కాకుండా మార్కెట్లో అందుబాటులోని పాఠ్యపుస్తకాలు ఉన్న రేటుకు తల్లిదండ్రుల కోరిక మేరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఫైర్ సేఫ్టీ విషయంలో ఫైర్ నిబంధనలకు అనుసరించి ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 56 ప్రకారం బడ్జెట్ పాఠశాలలు నిర్వహిస్తున్నామని ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్య ఇవ్వాలని మాకు ఎలాంటి నియమ నిబంధన రాలేదన్నారు. అన్ని నిబంధన ప్రకారమే పాఠశాలలు నడుపుతున్నామని విద్యార్థి సంఘాలు కుల సంఘాలు రాజకీయ పార్టీలకు సంబంధించిన వారి ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తమరి వద్ద వచ్చి వినతి పత్రం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సంఘాల వారు పాఠశాలల వద్దకు రాకుండా చూడవలసిందిగా అధికారులకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో జయరాజ్, చార్లెస్, శ్రీపతి శ్రీనివాస్, అమరేందర్రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వెంకట్, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అహ్మద్, రియాజ్, విద్యాసంస్థల యాజమాన్యాలు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## కోళ్ల ఫారం నిర్మాణ ఆపాలని జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ కలసి ఫిర్యాదు చేసిన కోళ్ళ ఫారం బాధితులు

రాయపర్తి అక్షిత ప్రతినిధి



మండలంలోని పన్యానాయక్ తండా గ్రామానికి చెందిన కోళ్ళ ఫారం బాధితులు జాతీయ ఎస్టీ కమిషన్ నెంబర్ హుస్సేన్ నాయక్ ను హనుమకొండ గిరిజన భవన్ లో కలిసి గ్రామ శివారులో నిర్మిస్తున్న కోళ్ల ఫారం నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా శనివారం రోజు హనుమకొండ జిల్లాలో వారి పర్యటన సందర్భంగా కోళ్ల ఫారం బాధితులు వారితో విన్నవించుకున్నారు. పన్యానాయక్ తండాలోని నివాస గృహాలకు అతి దగ్గరగా, నిబంధనలకు విరుద్ధంగా, చుట్టూ ఉన్న రైతులు, తండవాసులందరూ అభ్యంతర వ్యక్తం చేస్తున్న లెక్కచేయకుండా బంజారాలకు ప్రాణ సంకటంగా నిర్మిస్తున్న చిత్తలూరి సంధ్యారాణి భారీ కోళ్ళ ఫారాన్ని రద్దు చేయించండని తండావాసులు ఎంపీటీసీ భూక్యా క్రాంతి, డాక్టర్ భూక్యా రాజారాం నాయక్ కలిసి వేడుకున్నారు. హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ ఎస్టీ కమిషన్ ఉన్నది గిరిజనుల కోసమేనని. దేశంలో ఎక్కడ గిరిజనులకు అన్యాయం జరిగిన వారికి అండగా ఉంటామని బంజారా సమాజానికి ఇబ్బంది కలిగిస్తున్న వారు ఎంతటి వారైనా వారిని ఉపేక్షించేది లేదని కచ్చితంగా వారిపై కఠిన చర్యలు తీసుకునేలా కలెక్టర్ కు ఆదేశాలు ఇస్తామన్నారు.






Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

రామన్నపేట అభివృద్ధికి నిధులు కేటాయించాలి




వార్త 8లో




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 23 జూన్ 2024 పేజీలు : 8


# పందిర్లపల్లి చెరువు ఖబ్జాలను ఆపాలి

## సోమవారం నుండి ఆమరణ నిరాహార దీక్ష



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామశివారు పందిర్లపల్లి చెరువు రోజు రోజుకి ఖబ్జాలకు గురవుతుందని సామాజిక కార్యకర్త సరికొండ రుషికేశ్వర్ రాజు, పందిర్లపల్లి చెరువు మత్స్యకారుల సొసైటీ సభ్యులు గోపనబోయిన వెంకన్న,...మిగతా 2లో



## ఎన్‌టీఆర్ స్ఫూర్తితో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వైద్య సేవలు : నామ నాగేశ్వరరావు

వార్త 8లో




## భువనగిరి-చిట్యాల రోడ్డును నాలుగు లైన్లుగా మార్చాలి

వార్త 8లో

## మహిళలను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడం కోసం మహిళ శక్తి

వార్త 2లో

# రాజకీయాలకతీతంగా అభివృద్ధి

## కోమటిరెడ్డి వెంకటరెడ్డి




**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రాజకీయాలకతీతంగా నల్గొండ జిల్లా అభివృద్దే ధ్యేయంగా అందరూ కలిసి పనిచేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు .శనివారం నల్గొండ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ బండా నరేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మిషన్ భగీరథ, వ్యవసా యం, విద్యుత్, విద్య తదితర అంశాలపై జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం చర్చించింది.కాగా జూలై 4 తో ప్రస్తుత జిల్లా పరిషత్తు కాలపరిమితి ముగియనునందున శనివారం నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి సభ్యులందరూ...మిగతా 3లో

## ప్రజావాణితో సమస్యల పరిష్కారం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఈ నెల 24 సోమవారం నుండి మొదలయ్యే ప్రజావాణి కార్యక్రమంలో పట్టణ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్థామని మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ తెలిపారు. శనివారం విలేఖరులతో మాట్లాడుతూ పట్టణంలో రక్షిత మంచి నీరు సరఫరా, మురుగు కాల్వలు, పారిశుధ్యం, వీధి లైట్లు తదితర సమస్యలపై ఫిర్యాదు చేస్తే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ప్రజావాణి ఉదయం 10:30గంటలకు ప్రారంభమవుతుందని ఆయన అన్నారు. ఆయన వెంట రెవిన్యూ ఆఫీసర్ టీ.కళ్యాణి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, జెఎఓ ధనుంజయ, ఎస్ఏ డి. కళ్యాణి ఉన్నారు.



## ఆర్థిక సహాయం

వార్త 8లో

# పందిర్లపల్లి చెరువు ఖబ్జాలను ఆపాలి









(మొదటి పేజీ తరువాయి)

గండేల శ్రీనివాస్ , పొడిచేటి నరేందర్ లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం నుండి పెద్ద చెరువు బోటింగ్ పార్కు వద్ద సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో మూకుమ్మడిగా ఆమరణ నిరాహార దీక్ష చేపడుతున్నట్లుగా విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత రెవెన్యూ శాఖ, నీటిపారుదల శాఖ, సర్వే అధికారులు వెంటనే స్పందించి పందిర్లపల్లి చెరువుకి హద్దులు నిర్ణయిం చే వరకు తమ దీక్ష కొనసాగుతుందన్నారు. సుమారు 800 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువు నేడు 500 ఎకరాల చెరువు కనబడట్లేదని మనోవేదనకు గురయ్యారు, గతంలో చెరువులో 15 లక్షల చేప పిల్లలు వదిలేవారమని, ఇప్పుడు ఐదు లక్షల చేప పిల్లల్ని మాత్రమే వదులుతున్నామని దీనివల్ల సొసైటీ సభ్యుల కుటుంబాలకు పూట గడవని పరిస్థితి, రైతులకు సాగునీరు కొరత ఏర్పడ్డదన్నారు. కొందరు రాజకీయ నాయకులు రాత్రికి రాత్రి ఇదే చెరువు మట్టిని టిప్పర్లలో తీసుకొచ్చి ఇదే చెరువు భూమితో చదును చేసి ఆక్రమించుకుంటున్నారన్నారు. వెంటనే నీటిపారుదల శాఖ అధికారులు చెరువుకి సేత్వార్లో ఉన్న విస్తీర్ణం, నక్షలో ఉన్న హద్దుల ప్రకారం పెద్ద చెరువుకి హద్దులు ఏర్పాటు చేయాలని, అప్పటివరకు నిరాహార దీక్ష కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్కే ఖాజా, అన్నపూరి శ్రీను, యూసుఫ్ పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడం కోసం మహిళ శక్తి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

మహిళలను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం చెపట్టిన మహిళ శక్తి కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేసి ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో డిపిఎంలు, ఏపీఎంలు, సీసీలు, మండల సమాఖ్య ప్రెసిడెంట్, సెక్రటరీలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ మహిళలను ప్రత్యేక లక్ష్యంతో వచ్చే ఐదేళ్లలో బలోపేతం చేయడమే లక్ష్యంగా మహిళా శక్తి ద్వారా 14 రకాల కార్యక్రమాలు చేపడుతున్నామని కలెక్టర్ అన్నారు. అందులో భాగంగా పాఠశాల విద్యార్థులకు, పాఠశాలలు తెరిచే సమయానికి ఏకరూప దుస్తులు అందించి జిల్లాకు మంచి పేరు తెచ్చారని కలెక్టర్ పేర్కొన్నారు .సెర్ఫ్ లో ఉన్న సామర్థ్యం ఎవరికీ లేదని ,వారి సామర్థ్యాన్ని వారి లక్ష్యంపై పెట్టాలని కలెక్టర్ సూచించారు. మహిళ శక్తి క్రింద మైక్రో ఎంటర్ప్రైజెస్, కుట్టు కేంద్రాలు, పాడి పశువులు, బ్యాక్ యాడ్ పౌల్ట్రీ, సంచార మత్స్య విక్రయ అవుట్లెట్లు, మిల్క్ ప్యాలెస్, మీసేవ, ఈవెంట్ మేనేజ్మెంట్, మహిళా క్యాంటీన్లు, సోలార్ యూనిట్లు ,ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్



యూనిట్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్, కస్టం హైరింగ్ కేంద్రాలు వంటి 14 రకాల కార్యకర్తలు చేపట్టుటకు మండలాల వారిగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఇట్టి కార్యచరణ ప్రకారం వివిధ మండలాల్లోని 579 గ్రామ సమాఖ్యలోని 17,647 మంది స్వయం సహాయక సంఘాల ద్వారా 86 కోట్ల పెట్టుబడులతో 8623 యూనిట్లు నెలకోల్పడమె లక్ష్యంగా ఇప్పటి నుండె శ్రమించాలని , ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఇక్కడ జరిగిన కార్యక్రమంలోని విషయాలను, మండలాల వారిగా ,క్లస్టర్ వారిగా సమావేశాలు నిర్వహించి, యూనిట్స్ గురించి తెలపాలని లబ్ధిదారుల ఎంపిక చాలా ముఖ్యమైనదని జాగ్రత్తగా ఎంపిక చేయాలని, ట్రైనింగ్ ఇప్పించి సకాలంలో గ్రౌండింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. యూనిట్ గ్రౌండింగ్ సత్వర చర్యలు తీసుకొని బ్యాంకులతో సమన్వయం చేసుకుంటూ యూనిట్లు గ్రౌండ్ చేయాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, జిల్లా మత్స్యశాఖ అధికారి టి రూపేందర్ సింగ్, మహిళా సమైక్య అధ్యక్షురాలు పి సరస్వతి ,సెర్ఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



# డీసీఎంఎస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం

## రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ డీసీఎంఎస్ చైర్మన్ గా ఎన్నికైన బోళ్ల వెంకటరెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు రోడ్లు మరియు భవనాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ప్రమాణ స్వీకారానికి వచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఘన స్వాగతం పలికారు డీసీఎంఎస్ అధికారులు. డీసీఎంఎస్ చైర్మన్గా ఎంపికైన బోళ్ల వెంకట్ రెడ్డికి శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చైర్మన్ చాంబర్ వరకు తీసుకెళ్లి చైర్మన్ సీట్ లో కూర్చోబెట్టి ఎంపిక పత్రాన్ని అందజేశారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.గత కొంతకాలంగా వైస్ చైర్మన్ గా ఉన్న దుర్గంపూడి నారాయణరెడ్డి చైర్మన్ గా ఇన్చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. డీసీఎంఎస్ లో ఉన్న డైరెక్టర్లందరూ ప్రస్తుతం కేతపల్లి పిఎసిఎస్ చైర్మన్ గా వ్యవహరిస్తున్న బోళ్ల వెంకట్ రెడ్డిని చైర్మన్గా ఎన్నుకోవడంతో ఆయన నూతన చైర్మన్గా నల్గొండ పట్టణంలోని డీసీఎంఎస్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు డైరెక్టర్లు నూతనంగా ఎంపికైన చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డికి పుష్పగుచ్చాలు



అందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం నల్గొండ డీసీఎంఎస్ పాలక వర్గంలో చైర్మన్గా బోల్ల వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ గా దుర్గంపూడి నారాయణరెడ్డి, డైరెక్టర్లుగా గుడిపాటి సైదులు, ధనాపత్ జయరాం, దొంగర వెంకటేశ్వర్లు, నెల్లూరు ఉషారాణి, ఎస్ అనురాధ, కొండ సరిత, కర్నాటి లింగయ్య లు ఉన్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో డి సి ఓ కిరణ్ కుమార్ డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ నాగిళ్ల మురళి, సిబ్బంది పాల్గొన్నారు.



# రాజకీయాలకతీతంగా అభివృద్ధి







(మొదటి పేజీ తరువాయి)

పెద్ద ఎత్తున హాజరయ్యారు. ముందుగా సమావేశా నికి జిల్లా పరిషత్ చైర్పర్సన్ బండా నరేందర్ రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ గత 5 సంవత్సరాలు ఏలాంటి ఒడిదుడుకులు లేకుండా జిల్లా పరిషత్తు కార్యక్రమాలను, సమావేశాలను సజావుగా నిర్వహించడంలో సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.మిషన్ భగీరథపై జరిగిన చర్చ సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి మిషన్ భగీరథ తగు నీరు వచ్చేలా చూడాలని, ఇందుకు మిషన్ ఇంజనీరింగ్ అధికారులు గ్రామాలలో తిరిగి సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని, అవసరమైతే శాసనసభ్యుల నిధుల ద్వారా చిన్నచిన్న సమస్యలను అధిగమించాలని సూచించారు.వ్యవసాయంపై జరిగిన చర్చలో ఆయన పాల్గొంటూ ఆగస్టు 15లోగా రాష్ట్రంలో సుమారు 31 వేల కోట్ల రూపాయలను రైతుల రుణమాఫీ చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించినట్లు వెల్లడించారు. అదేవిధంగా రైతు భరోసాపై సైతం త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని, 2 లక్షల రూపాయలు రైతులకు రుణమాఫీ చేసింది గతంలో ఏ ప్రభుత్వం లేదని అన్నారు.విద్యుత్ పై జరిగిన చర్చ సందర్భ ంగా సబ్ స్టేషన్లు, ట్రాన్స్ఫార్మర్లు తదితర వాటి కోసం ఇదివరకే జిల్లాకు 11 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఇటీవల మరో 7 కోట్ల రూపాయలు రానున్నాయని, ఎక్కడైనా ట్రాన్స్ఫార్మర్లు, ఓవర్లోడు సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే అడిషనల్ బడ్జెట్ ను ప్రతిపాదించాలని విద్యుత్తు ఎస్ ఈని ఆదేశించగా, అదేవిధంగా విద్యుత్ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సభ్యులతో కోరారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన చోట సబ్ స్టేషన్ లను ఏర్పాటు చేసే విధంగా విద్యుత్ అధికారులు దృష్టి సారించాలని సూచి ంచారు. ఇరిగేషన్ అంశంపై మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేయడమే తమ ధ్యేయమని, జిల్లాలో ఉన్న పంచాయతీ రోడ్లన్నింటిని ఆర్ అండ్ బి రోడ్లుగా మార్చడం జరిగిందని, అదేవిధంగా సబ్ స్టేషన్లు, ప్రాజెక్టులను పూర్తి చేస్తామని వెల్లడించారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు పని చేయాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ మిషన్ భగీరథకు సంబంధించిన పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లింపులపై అధికారులు స్పష్టత నివ్వాలని అన్నారు. జిల్లాలో రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సాగునీటి ప్రాజెక్టుల మంత్రిగా ఉమ్మడి జిల్లాకు చెందిన ఉత్తంకుమార్ రెడ్డిలు ఉన్నందున జిల్లాలో పెండింగ్లో ఉన్న గొట్టిముక్కల ,సింగరాజుపాలెం పెల్లిపాకుల రిజర్వాయర్లు పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి రిజర్వాయర్లు, కెనాల్లాను పూర్తిచేయడానికి చొరవ చూపాలని మంత్రిని కోరారు .ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సమిష్టిగా జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ జిల్లాలో సరిపోయినన్ని ఎరువులు, విత్తనాలు ఉన్నాయని ,అయితే ఆయా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు సరైన విధంగా ముందే ప్రతిపాదనలు రూపొందించుకొని సమస్యలు లేకుండా చూసుకుంటే సరిపోతుందని తెలిపారు.మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు ఇస్తున్నదని, అంతేకాక రైతు రుణమాఫీ, రైతు భరోసాతో సహా ఇతర హామీలన్నీటిని నెరవేర్చినందుకు ముందుకెళ్తున్నట్లు తెలిపారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ తన నియోజకవర్గం పరిధిలోకి వచ్చే శాలిగౌరారం తదితర మండలాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పనితీరును మెరుగుపరుచుకోవాలని, పంచాయతీరాజ్ రోడ్లు కొన్ని చోట్ల కంకర తేలి ఉన్నాయని వాటిని బాగు చేయాలని, జాతీయ రహదారి నుండి ఇరుకులపాడు రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని, శాలిగౌరారం చెరువు కట్టను పటిష్టం చేసే పనులు చేపట్టాలని కోరారు. దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను అధిగమించేందుకు ప్రతి నియోజకవర్గానికి రెండు కోట్ల రూపాయలు ఇప్పించే విధంగా మంత్రి చొరవ చూపాలని,అలాగే విద్యుత్ లైన్ల మార్పుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. శాసనమండలి సభ్యులు నర్సిరెడ్డి మాట్లాడుతూ నువ్వుల్టేజ్ సమస్యలు విద్యుత్ సమస్యలు అన్నిం టిని సరైన విధంగా అంచనా వేసి వెంటనే వాటిని తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని, పాఠశాలలకు సంబంధించి మన ఊరు- మనబడిలో చేపట్టి మధ్యలో ఆగిపోయిన పనులను పూర్తిచేయాలని, ప్రతి పాఠశాలకు పారిశుధ్యం, శుభ్రపరిచేందుకు సిబ్బందిని నియమించాలని ,విద్యుత్ బిల్లులు, శానిటేషన్ కు స్కూల్ గ్రాంట్ మంజూరు చేయాలని, కేజీబీవీ సమర్థవంతంగా పనిచేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా పలువురు జడ్పీటీసీలు, ఎంపీపీలు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరించాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.కాగా సమావేశానికి హాజరైన జడ్పిటిసిలు ఎంపీపీలను రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలు శాలువా, జ్ఞాపకాలతో సన్మానించారు.భువనగిర పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,జెడ్పిసిఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, జిల్లా స్థాయి అధికారులు, తదితరులు ఈ సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు.

# విద్యార్థులకు నోటుబుక్కులను పంపిణీ చేసిన ఉపాధ్యాయులు

**చేర్యాల,జూన్ 22 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణంలోని పెద్దమ్మ గడ్డ ప్రైమరీ స్కూల్లోని నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని కోరుతూ, శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడ్ల బాబు సమక్షంలో ఉపాధ్యాయులు రాకేష్ రెడ్డి సహకారంతో హై స్కూల్ హెచ్ఎం నాగమణి చేతుల మీదుగా విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పెన్ను పెన్సిల్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, శిరీష, భాగ్య మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు భూమి గారి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.




# ఉద్యాన పాలిటెక్నిక్ కోర్సులకు అప్లికేషన్ ఆహ్వానం

**గరిడేపల్లి అక్షిత న్యూస్**

శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం లో రెండు సంవత్సరాల ఉద్యాన డిప్లమా కొరకు నోటిఫికేషన్ జారీ చేసింది. రెండు సంవత్సరాల వ్యవధి గల ఉద్యాన డిప్లమాలో ప్రస్తుతం మన తెలంగాణా రాష్ట్రవ్యాప్తంగా ఐదు ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలల్లో మొత్తం 200 సీట్లు ఉన్నాయి, ఆదిలాబాద్, రామగిరి జిల్లా, కొల్లాపూర్, గడ్డిపల్లి, తొర్రూరు ఒక్కో ఉద్యాన పాలిటెక్నిక్ లో 40 చొప్పున ఇంటెక్ కెపాసిటీ ఉంది. ఈ నెల 15 నుంచి మొదలైన అప్లికేషన్లు వచ్చే నెల అంటే జూలై 15 వరకు స్వీకరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పాలీసెట్-2024 లేదా పదో తరగతి పాస్ లేదా ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులు డిప్లమాకు దరఖాస్తు చేసుకోవచ్చు. పాలీసెట్ - 2024 ర్యాంకు లేదా దానికి సమానమైన పరీక్ష ద్వారా ప్రతిభ ఆధారంగా విద్యార్థుల అడ్మిషన్లు ఉంటాయి. 31.12.2024 నాటికి కనీసం 15 సంవత్సరాలు, గరిష్టంగా 22 సంవత్సరాల వయసు కలిగి ఉండాలి. 60 శాతం సీట్లు గ్రామీణ ప్రాంతాల్లో కనీసం నాలుగు సంవత్సరాలు చదివిన విద్యార్థులకు కేటాయిస్తారు. అన్ని కళాశాలలో హాస్టల్ వసతి ఉంది. డా!! ఘంటా గోపాల్ రెడ్డి హార్టికల్చర్ పాలిటెక్నిక్, గడ్డిపల్లి ఇక్కడ విద్యార్థిని, విద్యార్థులకు కావాల్సిన బోధన, బోధనేతర సిబ్బందితో పాటు హాస్టల్ వసతి, ప్రయోగశాలలు, తోటల విస్తీర్ణం ఉన్నది. సూర్యపేట, నల్గొండ, ఖమ్మం, యాదాద్రి భువనగిరి జిల్లాల విద్యార్థులకు ఇక్కడి ప్రాంగణం దగ్గరగా ఉంది. కాబట్టి ఇక్కడ అడ్మిషన్లు తీసుకుంటే వాళ్లకు అన్ని విధాల మేలుగా ఉంటుంది అని పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ శ్రీ. బండి వేంకటేశ్వర రావు గారు తెలియజేసారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని పేర్కొన్నారు. ఉద్యాన పంటల విస్తీర్ణం పెరుగుతున్న నేపథ్యం, ఉద్యాన ఉత్పత్తులకు పెరుగుతున్న ఆదరణ నేపథ్యంలో, భవిష్యత్తులో శిక్షణ పొందిన అభ్యర్థులకు ఉద్యాన విభాగం ద్వార మానవ వనరులకు మేలైన ఉపాధి అవకాశాలు ఉంటాయి. ప్రత్యేకించి గ్రామీణ యువత ఉద్యాన డిప్లమా పూర్తి చేసినట్లయితే ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల్లో ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయి. నర్సరీ మొదలుకొని చీడపీడల యాజమాన్యం, ఉద్యాన పంటల శాస్త్రీయ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదల లో మెలకువలు అలాగే పంట కోత అనంతరం విలువల జోడింపు వంటి అంశాలపై విద్యార్థులకు డిప్లమా లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వబడుతుంది. రెండు సంవత్సరాల ఉద్యాన డిప్లమా పూర్తిచేసిన విద్యార్థులకు ఉద్యాన పరిశ్రమలు, ఆయిల్ ఫామ్ పరిశ్రమలు తో పాటు అనేక విభాగాలలో ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి. నేరుగా బీఎస్సీ హార్టికల్చర్ డిగ్రీలో హార్టిసెట్ ద్వారా సీటు సంపాదించవచ్చు. విత్తన, పురుగుమందులు, ఎరువుల కంపెనీల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. మరిన్ని వివరాలకు అడ్మిషన్స్ కు సంబంధించి సమాచారం కొరకు ఉద్యాన పాలిటెక్నిక్, గడ్డిపల్లి వారి ఫోన్ నంబర్స్ 9603268682, 9121557037, 95423 16638 ని సంప్రదించండి.

# సీనియర్ బీఆర్ఎస్ నేత కార్పోరేటర్ కర్నాటి క్రిష్ణని కలిసిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

నాలుగు రోజుల క్రితం అక్రమ అరెస్ట్ అయిన కర్నాటి క్రిష్ణ ఇంటికి వెళ్ళి వివరాలు అడిగి తెలుసుకొని దైర్యం చెప్పి బిఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీకి అండగా ఉంటానని ఎవరు అదైర్యపడొద్దని అక్రమ కేసులు ఎన్ని పెట్టిన ఎదొర్కొని దైర్యంగా పోరాడుదామని మాజి మంత్రి పువ్వాడ అన్నారు.బీఆర్ యస్ పార్టీ ప్రజా ప్రతినిదులకు నాయకులకు కార్యకర్తలకు ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా అండగా ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆర్జేసీ క్రిష్ణ పట్టణ అద్యక్షులు పగడాల నాగరాజు కార్పోరేటర్ వలరాజు మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ బిక్కసాని జస్వంత్ చిన్ని నవీన్ గిరి షకీనా అప్పారావు ఉస్మాన్ సాయి తదితరులున్నారు.



# మతం పేరుతో రాజకీయాలు చేసే పార్టీలన్నీ మతోన్మాద పార్టీలే

-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్

-ప్రజా పోరాటాల ద్వారానే పార్టీ నిర్మాణాన్ని బలపరుచుకోవాలి

: సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను




**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

మతం పేరుతో రాజకీయాలు చేసే పార్టీలన్నీ మతోన్మాద పార్టీలే అని ఈ మతోన్మాద రాజకీయాలు వెనక్కి కొట్టే దానికోసం ఎన్ని త్యాగాలకు సిద్ధపడతారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ అన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం లో సిపిఎం పార్టీ మండల స్థాయి శిక్షణ తరగతులు తుళ్లూరు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగినాయి. ఈ సందర్భంగా మతం మతోన్మాదం క్లాసును సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ బోధించారు. ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ మతోన్మాద రాజకీయాలు చేస్తున్నాయని చరిత్రను స్వీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే పని చేసి మెజార్టీ మతోన్మాదానికి పాల్పడుతున్నాయని అందుకే బిజెపి ఆర్ఎస్ఎస్ ఎత్తుగలను తిప్పికొట్టే దానికి కమ్యూనిస్టు కార్యకర్తలు సిద్ధం కావాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. స్వతంత్ర పోరాటంలో ఎట్లాంటి త్యాగాలు చేయని, అసలు పోరాటంలోనే పాల్గొని బిజెపి ఆర్ఎస్ఎస్ లాంటి సంస్థలు దేశభక్తి గురించి మాట్లాడుతూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని ఆయన అన్నారు. నిజమైన దేశభక్తి కలిగిన వారు కమ్యూనిస్టులని ఆ రోజు నుంచి ఈరోజు వరకు దేశం కోసం ప్రజల కోసం త్యాగాలు చేసింది కమ్యూనిస్టులని అనేకమంది ఆణిముత్యములను కార్యకర్తలను కోల్పోయామని ఆయన అన్నారు. అందుకే ప్రజల రక్షణ కోసం ఏ త్యాగనికైనా కమ్యూనిస్టు సిద్ధపడాలని ఆయన ఈ సందర్భంగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రెండో పూట క్లాసు పార్టీ నిర్మాణం ను సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను బోధించారు. ఈ క్లాస్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో స్థానిక సమస్యల పైన పెంచాలని గ్రామంలో వచ్చే ప్రతి సమస్యకు పరిష్కారం కోసం ఉద్యమాలు చేసినప్పుడు వెంట ఉంటారని అందుకే ప్రజా సమస్యల మీద వెనకడుగు వేయకుండా పోరాటాలు నిర్వహించాలని అన్నారు. పార్టీ నిర్మాణాన్ని పెంచుకోవడం కోసం వివిధ ప్రజాక్షేత్రాల్లోకి వెళ్లేదని కోసం ప్రజా సంఘాలు బలపరి చేసుకోవాలి ఆయన అన్నారు. ప్రజా సంఘాల బలోపేతం ద్వారా పార్టీ నిర్మాణాన్ని పెంచుకోవచ్చని ఆయన సందర్భంగా పార్టీ నిర్మాణం బలంగా ఉంటేనే ఎన్నికల్లో విజయాలు సాధించవచ్చునని సందర్భంగా గుర్తు చేశారు. అందుకే పార్టీ నిర్మాణం కోసం కార్యకర్తలు అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ క్లాసుల్లో సిపిఎం మండల నాయకులు వేగినట్టు వెంకటరావు పద్మనాభుల సుధాకర్ కొలిచలం స్వామి నిరుసుల వెంకటేష్ నాగాటి సురేష్ దొండేటి సుగుణమ్మ దాసరి మహేందర్ యాదగిరి ప్రసాద్ కొమ్ము వెంకన్న మద్దినేని శీను ఉప్పల పుష్పమ ఉపేందర్ రెడ్డి, ఉపేందర్ తో పాటుగా మండల వ్యాప్తంగా 150 మంది పాల్గొన్నారు.

# పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం వెనక్కు తగ్గేది లేదు

-వచ్చే నెల నుంచి రూ.31 వేల కోట్లతో రుణమాఫీ అమలు

-నేలకొండపల్లి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఇందిరమ్మ ప్రభుత్వం వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని ఎన్నికల సమయంలో ఏ హామీలను ఇచ్చామో వాటన్నింటిని విడతల వారిగా నెరవేర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలంగాణ రెవెన్యూ గృహనిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల పర్యటనలో భాగంగా మోటాపురం శంకరగిరి తండా రాజేశ్వరపురం అమ్మగూడెం కోరట్లగూడెం కోనాయిగూడెం అరెగూడెం ఆచార్లగూడెం బోదులబండ మంగ్రాజుపల్లి తదితర గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ కోసం అన్ని సమకూరుస్తున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో వచ్చేనెల జూలై నుంచి రుణమాఫీ అమలవుతుందని తెలిపారు. రూ.31 వేల కోట్లతో రైతుల రుణమాఫీ జరుగుతుందని వెల్లడించారు. ప్రభుత్వం చేయబోయే రుణమాఫీని తట్టుకోలేక ప్రతిపక్షం వాళ్లు నోరుజారి ఏవేవో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేదవాళ్లలో అతిపేదవాళ్లకు ముందు మంజూరు చేస్తామన్నారు. లిఫ్ట్ లు రిపేరు చేయించి రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. రాజేశ్వరపురం గ్రామంలో నేలకొండపల్లి మండల కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న బోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

24న కలక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి బోడ భాగ్య




**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

మధ్యాహ్న బోజన కార్మికుల సమస్యలపై 24వ తేదిన జరిగే కలక్టరేట్ ముందు దర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య అన్నారు. స్థానిక కే.జే భవన్ లో జరిగిన గ్రామ పంచాయతీ కార్మిక సంఘం మండల కమిటి సమావేశం గంజి జయమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంకు హాజరైన భాగ్య మాట్లాడుతూ మధ్యాహ్న బోజన కార్మికులపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఎండ్ల తరబడి వంట చేస్తున్నా చాలీ చాలని జీతంతో పనిచేస్తున్నారు. పెరిగిన ధరల తో వంట చేయలేక అప్పుల భారం మోస్తున్నారు. నేలల తరబడి జీతాలు పెండింగ్ లో ఉండటంతో చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేకున్నా వానకు, ఎండకు,గాలికి ఆరు బయట వంట చేస్తూ కాలమెల్ల దీస్తున్నారు. మధ్యాహ్న బోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని 24న జరిగే కలక్టరేట్ ముట్టడికి అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గొరిగె సోములు,జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, మధ్యాహ్న బోజన కార్మిక సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు జినుక రమ, గంజి జయమ్మ, సరళ, సత్తమ్మ, సావిత్ర, సుగుణమ్మ, ధనమ్మ, బాలమణి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం...!

సామాజిక సేవకులు కోడూరు శివకుమార్ గౌడ్....!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండలంలోని కొన్నే గ్రామంలో మేడోజు (వడ్ల) చంద్రయ్య అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియలకు గాను సహాయంగా 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందించిన సామాజిక సేవకులు కోడూరు శివకుమార్ గౌడ్. ఈ సందర్భంగా ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్ పలువురు గ్రామస్తులు వడ్ల కుల పెద్దమనుషులు అభినందించారు. గ్రామంలో ఎంతోమంది పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నాడు. అలాగే అనారోగ్యంతో ఉన్న నిరుపేద కుటుంబాలలో కూడా ఆస్పత్రులకు వెళ్లి పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి ఆర్థికంగా ఆదుకుంటున్నాడన్నారు..శివ గౌడ్... ఈ కార్యక్రమంలో వంచ వెంకటరెడ్డి, తాటికొండ నరసింహ చారి, కోడూరి మహాత్మ చారి, చిన్న రామస్వామి, మైపాల్ రెడ్డి, వంచ నర్సింహారెడ్డి, గుత్తి సిద్ధిరాములు, కొంక కనకయ్య, పిట్టల ఇస్తారి, చెరుకు కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కాలనీలల్లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటా.... కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడ లో గల సాయి ఐశ్వర్య కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ వాసులు కలిసితో పర్యటించి ఎక్కడ ఉన్నా సమస్యలు అడిగి తెలుసుకునీ నెలకొన్న సమస్యలపై సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గారు. ఈ సందర్భంగా తమ కాలనీలో భూగర్భడ్రైనేజీ, మంచినీటి సరఫరా పూర్తయిన ప్రాంతాల్లో సీసీ రోడ్డులు రోడ్లు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కోరారు. దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదేశించారు. స్థానికంగా ఉన్న మురుగు నీటి కాలువ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవటం జరుగుతుందని, సరైన చర్యలు తీసుకోకపోవటం, శుభ్రం చెయ్యకపోవటం వల్ల తరచూ అనారోగ్య పాలుకావాల్సి వస్తోందని కాలనీ వాసులు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి దృష్టికి తీసుకుని వచ్చారు. కావున తక్షణమే చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరారు. వెంటనే తగు చర్యలు తీసుకోని, మురుగు కాలువ పనులు చేపడాతమని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. అనంతరం తమ కాలనీలో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్, చిల్డ్రెన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం, మరియువిద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గచ్చిబౌలి డివిజన్ కార్పొరోటర్ గంగాధర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పర్చేదిశగా పని చేస్తున్నామన్నారు. పక్కా ప్రణాళికతో భవిష్యత్తులో జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. పెరుగుతున్న



జనాభా దృశ్య డ్రెయినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్ధంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.

ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకోని రావాలని ప్రజలను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో జి.హెచ్.ఎం.సి, డీఈ విశాలాక్షి, ఏఈ జగదీష్, సాయి ఐశ్వర్య రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసిషన్ కమిటీ సభ్యులు, ప్రభాకర్ ,అమిత్ భరద్వాజ్,భాగ్య లక్ష్మి, నర్సింహా మూర్తి, అశోక్ రాజు,రమణి రామ చంద్ర రావు,విజయ కుమార్,రమణి, సాయి ఐశ్వర్య కాలనీ వాసులు రామ్ చందర్ రావు చిట్టి బాబు మహేష్,ఈశ్వర్,శ్రీధర్, విజయ్, సతీష్ చంద్ర మురళి,అతుల్, మనీష్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివ సింగ్ ,తిరుపతి సీనియర్ నాయకులు, సుధాకర్ రాజేష్,అరుణ్ కృష్ణ బన్నీ,కిశోరె ఈశ్వరయ్య,సతీష్ నర్సింగ్ నాయక్,స్థానిక నేతలు, సాయి ఐశ్వర్య కాలనీ వాసులు,సభ్యులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం....!

## కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్....!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం.... కిసాన్ కాంగ్రెస్ స్టేట్ చైర్మన్ అన్వేష్ రెడ్డి...ఆదేశాల మేరకుకిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేట నిదిగొండ శ్రీనివాస్.. (రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ క్యాబినెట్లో నిర్ణయం తీసుకోవడం జరిగింది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం బచ్చన్నపేట ఆర్ అండ్ బి అతిథి గృహంలో రైతులు కాంగ్రెస్ నాయకులు అభిమానులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పిన్నింటి నారాయణరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ జంగిడి నరేష్, మండల ఉపాధ్యక్షులు గార్లపాటి మైపాల్ రెడ్డి, ఎంపీటీసీ పుష్ప బాలకిషన్ గౌడ్, కాంగ్రెస్ కిసాన్ జనగామ మండల్ రాజిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గిద్దల రమేష్, ఓ బి సి జిల్లా ఉపాధ్యక్షులు చెరుకూరి శ్రీనివాస్, మాజీ మండలాధ్యక్షుడు వంచ వెంకట్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ పందిపెల్లి నర్సిరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వడ్డేపల్లి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు మంత్రి ఆయిల్ మల్లయ్య, దేవరకొండ రమేష్, బంగారం క్రాంతి, అవధూత శీను, టౌన్ ఉపాధ్యక్షుడు గంధమల్ల కృష్ణయ్య, చిమ్మల సుధాకర్ రెడ్డి, మాజీ కొమురవెల్లి డైరెక్టర్ .పెప్చిట్టి మోహన్ రెడ్డి, మల్యాల శ్రీను, కొన్ని గ్రామ శాఖ అధ్యక్షుడు గుత్తి సిద్ధిరాములు, గుర్రం బాలరాజు, జంగిడి సిద్దులు, గంగరబోయిన మహేందర్, పోచంపల్లి శ్రీను, ఈదులకంటి వెంకట్ రెడ్డి, జిల్లా సందీప్, టౌన్ ప్రధాన కార్యదర్శి కర్ర నరేష్, నక్కవానిగూడెం ఉప సర్పంచ్ కొయ్యడా శ్రీనివాస్, యూత్ మండల నాయకులు కంటెం కరుణాకర్, అఖిల్ మాల, అభివర్మ, మోహన్ గౌడ్, శ్రీకాంత్, కార్యకర్తలు, అభిమానులు, రైతులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అసలు బిల్డింగ్‌కే పర్మిషన్ లేదు, పాఠశాలకు పర్మిషన్ ఎలా ?

## విద్యార్థుల జీవితాలతో శ్రీ చైతన్య పాఠశాల చెలగాటం

## శ్రీ చైతన్య స్కూల్ విద్యతో వ్యాపారం

## తల్లిదండ్రులు పిల్లల జీవితాల గూర్చి ఆలోచించాలి

## విద్యార్థులు ఎవరు పాఠశాలలో చేరొద్దుబితరగతులు ప్రారంభిస్తే క్రిమినల్ కేసులుబిబిబిమండల విద్యాధికారి వెంకట్ రెడ్డి హెచ్చరిక

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలంలో కార్పొరేట్ స్కూల్ అయినా శ్రీ చైతన్య పాఠశాల యొక్క మాయాజాలం బయటపడింది. గత సంవత్సరము ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గల శ్రీ చైతన్య స్కూల్ అనుమతి లేకుండా నడుపుతున్నారని వివిధ విద్యార్థి సంఘాలు ధర్నాలు రాస్తారోకోలు చేసినప్పటికీ, అధికారులతో పాఠశాల యాజమాన్యం కుమ్మక్కై ఇప్పటికీ ఆ పాఠశాల కొనసాగుతూ ఉన్నది. ఇది ఇలా ఉండగా యాచారం మండలం కేంద్రంలో శ్రీ చైతన్య స్కూల్ మరో బ్రాంచ్ ప్రారంభించింది. అయితే ఈ పాఠశాల గురించి ఆరా విద్యాశాఖ అధికారులను సంప్రదిస్తే విద్యాశాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేవని తేలింది. స్కూల్ బిల్డింగ్ కు అసలు అనుమతి లేదని, పాఠశాలకు ఎలా అనుమతులు ఇస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. స్కూల్ బిల్డింగ్ నిర్మాణం అసంపూర్తిగా ఉన్న, స్కూల్ మేనేజ్మెంట్ అద్దె ఇంట్లో కార్యాలయం ఏర్పాటు చేసి ఈ విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు తీసుకోవడం ఎంతవరకు సమంజసం. కొత్తగా స్కూల్ ఏర్పాటు చేయాలంటే ముందుగా తనీకి ఫీజు డిపాజిట్ తదితరులకు స్కూల్ ప్రాంగణం ఇస్తున్నాను బట్టి లక్ష నుంచి 2 లక్షల వరకు ప్రభుత్వ శాఖలకు డిపాజిట్, ఫీజు చెల్లించాలి ఫైర్ డిపార్ట్మెంట్ ఎన్ఓసి, పోలీస్ క్లియరెన్స్, సానిటరీ సర్టిఫికెట్, స్కూల్ భవనం పటిష్ట త సర్టిఫికెట్లు పొందాలి. విద్యాహక్కు చట్టం ప్రకారం గుర్తింపు లేని స్కూల్స్ యాజమాన్యానికి లక్షల్లో ఫైనల్ వేసే అధికారం సంబంధిత అధికారులకు ఉంది. విద్యాశాఖ అధికారులు అనుమతి లేని ప్రైవేటు కార్పోరేట్ స్కూల్లు అనుమతులు తీసుకోకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నట్లు విమర్శలు ఉన్నాయి.

**పై విషయంపై మండల విద్యాధికారి వెంకట్ రెడ్డి వివరణ కోరగా**



కొత్తగా యాచారం మండల కేంద్రంలో ప్రారంభించిన శ్రీ చైతన్య పాఠశాలకు ప్రభుత్వ అనుమతులు రాలేదని మండల విద్యాధికారి వెంకట్ రెడ్డి వెల్లడించారు. ఇప్పటివరకు అనుమతులు విషయమై ఇలాంటి దరఖాస్తు చేసుకోలేదని అన్నారు. ఇప్పటికే పాఠశాలకు నోటీసులు అందజేసినట్లు ఆయన తెలిపారు. మూడు నెలల క్రితమే పాఠశాలకు ఎలాంటి అనుమతులు లేదని పత్రిక ప్రకటనలో కూడా తెలపడం జరిగిందన్నారు. విద్యార్థులు ఎవరు కూడా శ్రీ చైతన్య యాచారం బ్రాంచ్ లో చేరవదని సూచించారు. పాఠశాల ప్రచారం నమ్మి విద్యార్థుల తల్లిదండ్రులు మోసపోవద్దని పేర్కొన్నారు. అనుమతి లేని శ్రీ చైతన్య తరగతులు నడిపిస్తే కఠినమైన చర్యలు తప్పవని విద్యాధికారి హెచ్చరించారు. భవనం నిర్మాణ దశలో ఉందని పాఠశాల కొరకు యాజమాన్యం దరఖాస్తు కూడా చేసుకోలేదన్నారు ఇలాంటి పరిస్థితుల్లో పాఠశాల యాజమాన్యం తరగతులు పునాదిస్తే పాఠశాలకు నోటిఫికేషన్ జారీ చేసి సీజ్ చేయడంతో పాటు క్రిమిన కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

# ఉత్తమ ఫలితాలు సాధించాలి...





## ఖిలాషాపూర్,రఘునాథపల్లి మండలం: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

విద్యార్థులు చదువు పట్ల ఇష్టత పెంచుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ అన్నారు. శనివారం కలెక్టర్ రఘునాథపల్లి మండలం ఖిలా షాపూర్ లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ పాఠశాలను అధికారులతో కలిసి సందర్శించారు. కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. భోజన, వసతి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి అన్ని వసతులతో కూడిన విద్యను అందించేందుకు నిధులను కేటాయించడం జరుగుతున్నదని, కేజీబీ విద్యాల యాలలో అత్యుత్తమమైన ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలియజేశారు. విద్యార్థులు విద్య పట్ల ఇష్టత పెంపొందించుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని 100% ఫలితాలతో పాటు 10/10 జి.పి.ఏ. సాధించాలన్నారు.అనంతరం మండల అధికారుల తో కలిసి పాఠశాల గదులను, విద్యార్థినులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలను పరిశీలించారు.విద్యార్థులు నిద్రించే గదికి దోమలు రాకుండా మెష్ ఏర్పాటు చేయాలని, పంచాయతీరాజ్ శాఖ డి.ఇ. ను ఆదేశించారు.కలెక్టర్ వెంట నోడల్ ఆఫీసర్ రఘునందన్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాము, పంచాయతీరాజ్ శాఖ డీ.ఈ. శ్రీనివాస్ కేజీబీవీ ఇన్చార్జి అధికారిణి ప్రభ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడి

## జిల్లా ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు ఆరిఫ్




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

కొంత మంది విద్యార్థి నాయకులు తమ స్వార్థ రాజకీయాలకు స్వంత అవసరాలకు ఎన్ఎస్ యుఐ పేరు చెప్పి ప్రైవేట్ పాఠశాలలు, కాలేజిలపై బెదిరింపులు చేస్తూ అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నారని. అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎన్ఎస్ యుఐ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఎండీ. ఆరిఫ్ హెచ్చరించారు. శనివారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయం రాజీవ్ భవన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ పేరు, ప్రతిష్ట కు ఎవరు భంగం కల్గించిన చూస్తూ ఉపేక్షించేది లేదని, ప్రవైట్ యాజమాన్యం అలాంటి వారిపై అప్రమత్తం గా ఉండాలి అని, ఏదైనా ఉంటే తన దృష్టికి తీసుకొ రావాలని అన్నారు. 9000888245 సెల్ నెంబర్ కు సంప్రంధించాలని కోరారు. నల్లగొండ జిల్లా వాప్తంగా ఉన్న ఎన్ఎస్ యుఐ కార్యవర్గ సభ్యులకు అన్ని నిజయోజకవర్గాల అధ్యక్షులకు సమాచారం ఇస్తూ హెచ్చరిక జారీ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ ఐయు నాయకులు రోమన్ కుమార్, విజయ్, రామరాజు, గంగన్నా, చందు, శ్రీను, అరవింద్ పాల్గొన్నారు.

# అధిక పీసులు వసూలు చేస్తున్న స్కూళ్లలపై చర్యలు తీసుకోవాలి..

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

ఈరోజు నంగునూరు మండల కేంద్రంలోబి ఆర్ ఎస్ వి నంగునూరు మండలం విద్యార్థి విభాగం అధ్యక్షుడు గోవిందారం రవి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ప్రవేట్ పాఠశాలలో అధిక ఫీజు వసూలు చేస్తున్న పాఠశాల పై చర్యలు తీసుకోవాలని కోరరు జూనియర్ కాలేజీ ప్రారంభమై 22 రోజులు కావస్తున్నా ఇప్పటివరకు విద్యార్థులకు ప్రభుత్వం పుస్తకాలు పంపిణీ చేయలేదు బిసి డిక్లరేషన్ ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశరు.పదవ తరగతి పాసైన విద్యార్థులందరికీ 10,000 రూపాయలు ఇస్తానని ఎన్నికల హామీలు చెప్పిన ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు కావస్తున్నా ఇప్పుడు వరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేట కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని జూనియర్ కాలేజీలలో పనిచేస్తున్న పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీలను రెగ్యులరేషన్ చేయాలని బి ఆర్ యస్ విపక్షాన ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో భూక్య బిక్షపతి నాయక్, అప్పల శేఖర్, యాదవ్, మల్యాల నరేష్. కాశ బోయిన సంపత్, యాదవ్ శ్రీకాంత్ రెడ్డి. నిమ్మ శ్రీనివాస్ రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.



# మునుగోడు మండల సమస్యలను లేవనెత్తిన జడ్పిటిసి స్వరూప రాణి






**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

మునుగోడు మండలంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలనిజిల్లా ప్రజా పరిషత్ లో చైర్మన్ బండ నరేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన చివరి జిల్లా సర్వ సభ్య సమావేశం లో పాల్గొన్న జిల్లా సాంఘిక సంక్షేమ స్థాయి సంఘ చైర్మన్, మునుగోడు జడ్పీటీసీ నారబోయిన స్వరూప రాణి రవి ముదిరాజ్ మునుగోడు మండలంలోని పలు సమస్య లను లేవనేత్తారు. ఎలక్ట్రికల్ లో-వొల్టెజి సమస్య మునుగోడు మండలం లోని కొరటికల్, మునుగోడు, చోళ్లేడు, ఊకోండి గ్రామాలలో అధికంగా ఉందని జిల్లా మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు వెంటనే స్పందించిన మంత్రి అధికారులను మునుగోడు మండలంలో లో-వొల్టెజ్ సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు.అదే విదంగా మునుగోడు మండల కేంద్రంలో ప్రభుత్వ వాగు భూమిని కొంత మంది ఆక్రమించు కుంటున్నారని సభ ద్రుష్టి కి తెలియజేయగా, కలెక్టర్ దాని గురించి ఎంక్వయిరీ చేసి ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా చూడాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. శిదిలావస్థ లో వున్న ప్రభుత్వ ఎస్సి బాలుర వసతి గృహాన్ని పూర్తిగా కూల్చివేసి నూతన భవనాన్ని నిర్మించాలని కోరారు. గురుకుల పాఠశాల పక్క భవన నిర్మాణం కొరకు సర్వే నెంబర్ 10 లో గల ప్రభుత్వ భూమి ని కేటాయించాలని కోరారు.ఊకోండి, కిష్టాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు కేటాయించి త్వరితగతిన పనులు ప్రారంభించాలని కోరారు. మునుగోడు మండల కేంద్రంలో రోడ్డుకు ఇరు వైపుల అసంపూర్తి గా ఉన్న డ్రైనేజీ ని పునరుద్దరించాలని కోరారు. నూతన గ్రామ పంచాయితీ లకు పక్క భవనాలు నిర్మించాలని కోరారుఈ సమావేశంలో ముఖ్య అతిధిగా జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి , ఎమ్మెల్యే లు, ఎంపిలు,పలువురు జడ్పీటీసీ లు, ఎంపీపీ లు ,జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# నల్లగొండలో కెవిపిఎస్ జిల్లా సామాజిక శిక్షణ

## – తరగతులను జయప్రదం చేయండి కరపత్ర ఆవిష్కారణ

## – బొట్టు శివకుమార్ కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

సమాజంలో అట్టడుగున ఉన్న నిమ్న జాతులు సమగ్ర అభివృద్ధి చెందాలంటే సమాజంలో వస్తున్న మార్పులను అందుకోవాల్సిన అవసరం ఉందని దానికోసమే విజ్ఞాన తరగతులు ఈ నెల 26, 27న నిర్వహిస్తున్నట్టు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్ పాల్గొనిమండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్లగొండ జిల్లా స్థాయి శిక్షణా తరగతుల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ శిక్షణ తరగతులు విజ్ఞాన కేంద్రం అంబేద్కర్ భవన్ కి ఎదురుగా నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్ హాజరై మాట్లాడుతూ దళిత గిరిజనులకు ప్రభుత్వాలు అందించాల్సిన సంక్షేమ పథకాలు బడ్జెట్ కేటాయింపులు లేక అభివృద్ధి కొంటుపడిందని అన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు సరైన వసతులు లేక పక్కా భవనాలు లేవు గ్రామాలలో దళితవాడల అభివృద్ధి ఆమడ దూరంలోనే మిగిలిపోయిందని అన్నారు. వేగంగా ప్రైవేట్ రంగం విస్తరిస్తుందని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాల్సిన పరిస్థితి అవసరమనే తెలిపారు. దళిత గిరిజన సమస్యలపై సమగ్రంగా చర్చించుటకు రెండు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా 200 మంది కెవిపిఎస్ కార్యకర్తలు హాజరవుతారని తెలిపారు. విజ్ఞాన తరగతుల వలన భవిష్యత్తులో తీసుకోవలసిన ఉద్యమాలు పోరాటాలు సంక్షేమంపై దృష్టి పెట్టడానికి కార్యాచరణా రూపొందించనున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, కె.వి.పి.ఎస్ మండల అధ్యక్షుడు నేరెళ్ల నరసింహా, కుర్పాటి శ్రీను, యాదయ్య, రాజశేఖర్, యేసయ్య పాల్గొన్నారు.

# 24న అంగన్వాడీల ధర్నా జయప్రదం చేయండి

## – హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుమతమ్మ

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



అంగన్వాడీల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యడమ సుమతమ్మ పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం అంగన్వాడిల సమస్యల పరిష్కరించకుండా తీవ్ర ఇబ్బందుల గురిచేసిందని ఆ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 24 రోజుల సమ్మె చేస్తే కాంగ్రెస్ పార్టీ అంగన్వాడి సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చిన విధంగా అంగన్వాడీలకు తక్షణమే 18 వేల వేతనం చెల్లించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు పది లక్షలు హెల్పర్ కు 5 లక్షలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్ కు లక్ష రూపాయలు ఆయాకు 50 వేలు మాత్రమే చెల్లిస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందని అన్నారు. అంగన్వాడి లపై పనిబారం తగ్గించాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ఖాళీగా ఉన్న సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేయాలని తదితర డిమాండ్లతో ఈనెల 24 న జరిగే ధర్నా లో అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొన జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో శాంత కుమారి, యాదమ్మ, ఇందిరా, స్వరాజ్యం, స్వప్న, విజయ, పాల్గొన్నారు.

# నేడు ఫ్లైఓవర్ పనులకు శంకుస్థాపన

## నెరవేరానున్న చిట్యాల పట్టణ ప్రజల కోరిక

**నకరెకల్ (చిట్యాల)అక్షిత ప్రతినిధి**

ఎండ్ల తరపడి వేచిచూసున్న చిట్యాల పట్టణ ప్రజల కోరిక నేటి ప్రజా పాలన లో నేరవేరనున్నదని నకరెకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే వేముల వీరేశం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూఆర్%ఁ%బి సినిమాటోగ్రఫీ శాఖమంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదివారం ఫ్లైవర్ నిర్మాణ పనులకు ఆదివారం శంకుస్థాపన చేయను న్నట్లు తెలిపారు. చిట్యాల పట్టణ ప్రజలు చాలా రోజుల నుండి ఎదుర్కొంటున్న సమస్య ఫ్లైఓవర్ సమస్య, ఆ సమస్య కు ఇన్నాళ్లకు మోక్షం లభించనుందని ,చిట్యాల పట్టణ ప్రజలు, వ్యాపారుల విజ్ఞప్తుల మేరకు రోడ్లు భవనాల మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఈ సమస్యను డిల్లీ వరకు తీసుకుపోయి మనకు ఫ్లైఓవర్ సాంక్షన్ చేయించారని చిట్యాల ప్రజల తరుపున మంత్రివర్యులు కు ధన్యవా దాలు తెలిపారు. సొంత నియోజకవర్గంలా మంత్రి అనునిత్యం ఈ నియోజకవర్గ అభివృద్ధికి సహకారం చేస్తున్నారని పేర్కొన్నారు. చిట్యాల నుండి భువనగిరి నాలుగు లైన్ల రోడ్డును కూడా అతి తొందరలో సాంక్షన్ చేస్తానని మంత్రి తెలిపారని అన్నారు .ధర్మరెడ్డి కాలువను సొంత నిధులతో మరమత్తు చేస్తూ నీళ్ళు తీసుసుకువస్తున్నాం అని అన్నారు. ప్రజా పాలన వచ్చింది, ప్రజలకు సూపరిపాలన అందజేయడానికి అని అన్నారు ఇటు రోడ్ల భవనాలు , అటు నీటి పారుదల శాఖల మంత్రులు మన జిల్లాకే ఉం డటంతో అధిక నిధులు తీసుకువచ్చి ఈ నియెజకవర్గం ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకన్న, స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ కార్యాలయంలో ఎస్టీ కేసులపై సమీక్ష జరిపిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ శనివారం ఎస్టీ కేసులపై సమీక్ష జరిపారు. ఈ రోజు ఉదయం పోలీస్ కమిషనర్ రేట్ కార్యాలయంకు చేరుకున్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ పరిపాలన విభాగం అదనపు డీసీపీ రవి ముందుగా కమిషన్ సభ్యులకు పుష్పాగుచ్చాలను అందజేసి సాధరంగా ఆహ్వానించారు అనంతరం కమిషన్ సభ్యులు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెండింగ్ లో వున్న ఎస్పీ కేసుల వివరాలతో పాటు, బాధితులకు అందజేయాల్సిన నష్టపరిహారం కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించడంతో బాటు బాధితులకు సత్వరమే నష్టపరిహారాన్ని అందజేసే విధంగా అధికారులు చొరవ చూపాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అదనపు డీసీపీకి సూచించారు.



# భువనగిరి-చిట్యాల రోడ్డును నాలుగు లైన్లుగా మార్చాలి

## సిపియం ఆద్వర్యంలో యంపి చామలకు వినతి

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

భువనగిరి–చిట్యాల ప్రధాన రహదారిని నాలుగు లైన్ల రోడ్డుగా మార్చాలని సిపియం రామన్నపేట మండల కమిటి ఆద్వర్యంలో స్థానిక పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,యంఎల్ఏ వేముల వీరేషం కు వినతి పత్రం అందించారు. మండల సర్వసభ్య సమావేశంకు హాజరైన యంపి,ఎంఎల్ఏ లకు విన్నవించి అనంతరం సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ రెండు జాతీయ రహదారులను అనుసందానం చేసే ప్రధాన రహదారి సింగిల్ లైన్ ఉండటంతో ప్రమాదాలకు నిలయంగా మారుతుందని అనేక ప్రాణాలను రోడ్డు బలిగొంటు ందని అన్నారు. నిత్యం అఃతరాష్ట్ర వాహనాలు ప్రయాని స్తూ రద్దీ పెరిగి ప్రమాధభరితంగా మారిందన్నారు. వెంటనే నిధులు కేటాయించి ప్రధాన రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా మార్చాలని ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరారు. నూతనంగా యంపిగా ఎన్నికై మండల కేంద్రానికి వచ్చిన సం దర్భంగా సిపియం ఆద్వర్యంలో సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,వైస్ యంపిపి నాగటి ఉపేందర్,నాయకులు కూరెళ్ళ నర్సింహ్మాచారి,మామిడి వెంకట్ రెడ్డి,బల్గూరి అంజయ్య,కందుల హనుమంతు,బావండ్లపల్లి బాలరాజు ,గొరిగె సోములు,యంపిటిసి లు బడుగు రమేష్ ,ఎర్రోళ్ళ లక్ష్మమ్మ,పిట్టల శ్రీనివాస్, పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం

నకెరెకల్ (చిట్యాల) అక్షిత ప్రతినిధి

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న దుబ్బ గోపాల్, జనపాల మహేష్, ఆశీర్వాదం మరియు మర్రి యాదయ్య ల ను పరామర్శించి గుత్తా అనుచరులు శనివారం పరామర్శించారు.గుత్తా మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పంపించిన 25,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కొనేటి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు ,మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్ధన్, జనపాల శ్రీను, బొడ్డు శ్రీను, కురుపటి లింగయ్య, ఉయ్యాల నరేష్, పందుల గోపాల్, మర్రి రమేష్,పాకాల దినేష్, మేడబోయున శ్రీనివాస్,పోలగోని శంకరయ్య, గంగాపుర%శీ% వెంకన్న, రూపని యాదయ్య ,రూపని బిక్షం, బోయ స్వామి, మర్రి కిరణ్,మందుగుల కుమార్,జనపాల ప్రభాకర్ ,సోమనబోయున మహేష్ , కంబాలపలి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట అభివృద్ధికి నిధులు కేటాయించాలి - ఎంపిపి పూస బాలమణి

రామన్నపేటఅక్షిత ప్రతినిధి

రామన్నపేటలో పలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఉన్న ఖాళీస్థలలలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటుచేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని స్థానిక ఎంపిపి పూస బాలమణి భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డిని, ఎమ్మెల్యే వేముల వీరేశంను కోరారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాల భవనం శిథిలావస్థకు చేరడం తో భారీ వర్షాలకు భవనం అంతా కురుస్తుందని, సరిపడు డా క్టర్లు లేకపోవడంతో రొగులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీగోడ, అతిధిగృహం చుట్టూ ఉన్న ఖాళీస్థలంలో మడిగెల నిర్మాణం చేపట్టడానికి నిధులు మంజూరు చేయాలని ఆమె తెలిపారు. రామన్నపేట రైల్వే స్టేషన్ లో రద్దు అయిన రైళ్లను పునఃప్రారంభించాలని, భువనగిరి–చిట్యాల రోడ్డు వెంట సెంటర్ లైటింగ్, ఏర్పాటు చేయాలని కోరుతూ మెమోరాండం సమర్పించారు.

# ఎన్ టీ ఆర్ స్ఫూర్తితో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వైద్య సేవలు :నామ నాగేశ్వరరావు

-అత్యున్నత ప్రమాణాలతో వైద్య సేవలు విస్తరణ

-సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో పెండింగ్ సమస్యలు పరిష్కారం

-పేదలకు మరింత మెరుగైన సేవలందించాలన్నదే బాలకృష్ణ ఆలోచన

-హెల్త్ టూరిజం హబ్ లో బసవతారకం ఆస్పత్రి పాత్ర : సీఎం రేవంత్ రెడ్డి

-బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి 24వ వార్షికోత్సవం కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఆస్పత్రి ట్రస్ట్ బోర్డ్ సభ్యులు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు




ఖమ్మం/అక్షిత బ్యూరో :

ప్రపంచంతో పోటీ పడే విధంగా హైదరాబాద్ లో హెల్త్ టూరిజం హబ్ ను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసే క్రమంలో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి సేవలను కూడా వినియోగించుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం జరిగిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి 24వ వార్షికోత్సవం లో నామ నాగేశ్వరరావు తో కలిసి ఆయన మాట్లాడారు. అద్భుతమైన సౌకర్యాలతో ఏర్పాటు చేసే ఈ హెల్త్ టూరిజం హబ్ లో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి పాత్ర కూడా ప్రముఖంగా ఉంటుందని చెప్పారు.ఆస్పత్రి ట్రస్ట్ బోర్డు సభ్యులు, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి సేవలు మరింతగా విస్తరించేందుకు కావాల్సిన 10 ఎకరాల స్థలాన్ని ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి నందుకు సీఎం కు ప్రత్యేకించి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.ఆస్పత్రి సేవలను మరింతగా విస్తరిస్తామని సీఎం ను కోరగా సానుకూలంగా స్పందించారని అన్నారు.ఇందుకు సంబంధించిన భవనాల అనుమతులు కూడా త్వరగా వచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇవ్వడం పట్ల నామ ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యమంత్రి సహకారంతో ఆస్పత్రి పెండింగ్ సమస్యలన్నీ పరిస్కారమయ్యాయని చెప్పారు. భవన నిర్మాణ అనుమతులన్నీ సకాలంలో ఇచ్చేలా సీఎం ఆదేశాలు ఇవ్వడం జరిగిందని వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నామ పేర్కొన్నారు. బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి ఒక ఘన చరిత్ర ఉంది.ఆనాడు ఎన్ టీ ఆర్ పేదలకు సేవ చేయాలనే మహా ఆశయం.ఉన్నత సంకల్ప%శీ%తో ప్రారంభించిన ఈ ఆస్పత్రి నేడు దిన దిన ప్రవర్ధమానమై దేశంలోనే అత్యున్నత ప్రమాణాలతో పేదల సేవలో వర్ధిల్లుతుందని నామ పేర్కొన్నారు. ఆనాడు యన్టీఆర్ స్ఫూర్తిని నేడు చంద్రబాబు నాయుడు బాలకృష్ణ మరింతగా కొనసాగిస్తూ పేద వర్గాలకు అత్యున్నత స్థాయి లో సేవలు అందిస్తున్నారని చెప్పారు. ఆస్పత్రి అందిస్తున్న మెరుగైన సేవలను టైమ్స్ మ్యాగజైన్ అవుట్ లుక్ వంటి ప్రముఖ పత్రికలు సైతం ప్రముఖంగా ప్రచురి ంచడం ఆస్పత్రి స్థాయిని ప్రతిబింబిస్తుందని తెలిపారు..ఆస్పత్రి చైర్మన్ బాలకృష్ణ కు ఎప్పుడూ పేదలకు మరింత మెరుగైన రీతిలో సేవలందించి వారి ఆరోగ్యాలను కాపాడాలనే ఆలోచనే ఉంటుందని నామ నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి చైర్మన్ బాలకృష్ణ సీఈవో కె కృష్ణయ్య, ట్రస్ట్ బోర్డు సభ్యులు భరత్ తో పాటు నారా బ్రాహ్మణి దత్తాత్రేయుడు రాఘవరావు దశరథరామిరెడ్డి శివరాం ప్రసాద్ సిబ్బంది స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

సాధారణ కాన్పులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి.

ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

సూర్యాపేట , అక్షిత ప్రతినిధి

ఆరోగ్య సమస్యలపై వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందాలని , ఆసుపత్రిలో రోగులకు మంచి నాణ్యమైన వైద్యం అందాలని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తదుపరి హాజరు శాతం పతిశీలించి దిశానిర్దేశం చేశారు. ఆసుపత్రిలో వచ్చిన రోగులను కలెక్టర్ వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఐసీయూలో బెడ్స్, డ్రగ్స్ అలాగే నిరంతరం శానిటేషన్ చేపట్టాలని అలాగే ప్రసూతి కోసం వచ్చే గర్భిణీలకు ఎక్కువగా సాధారణ కాన్పులు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆసుపత్రులలో ఎక్కడ కూడా మందుల కొరత లేకుండా చూడాలని అన్నారు. ఆసుపత్రిలోని జనరల్ క్యాజువాలిటి, ఆర్థో వార్డు లను తనిఖీ చేసి రోగులతో అందుతున్న వైద్యం సేవల గురించి ఆడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అత్యవసరంగా కావలసిన వాటిని ఒక నివేదిక రూపంలో అందజేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ,డా?నర్సోత్తం, డా? నర్సంహ,వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

